
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
20
శుక్రవారం 5 జనవరి 2018



కరీంనగర్ ఇప్పుడు స్మార్ట్ సిటీ.. నగరం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా వంద కోట్లు విడుదల చేస్తోంది.. ఇలా రెండు విడతలకు చెందిన 247 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.. ఈ నిధులను మార్చిలోగా వినియోగిస్తే మరో వంద కోట్లు మంజూరవుతాయి.. దీంతో పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు, మేయర్, ఎమ్మెల్యే భావిస్తున్నారు.. నగరపాలక సంస్థతోపాటుగా, ఆర్అండ్‌బీ, ప్రజారోగ్య, మైనార్టీ కార్పొరేషన్, ఎస్సీ, బీసీ కార్పొరేషన్, పోలీసుశాఖకు పనులను అప్పగించారు. ఇంత పెద్ద మొత్తంలో చేపట్టే పనులను పూర్తి చేసే కాంట్రాక్టర్లు అందుబాటులో లేరు.. నగరపాలక సంస్థకు అప్పగించిన 170 కోట్లతో దాదాపు 300 నుంచి 400 పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. నగరపాలక సంస్థలో 142 మంది రిజిస్టర్డు కాంట్రాక్టర్లు ఉన్నా కోటి రూపాయల పనులు చేసే అర్హత ఉన్నవారు 20 మంది, 50 లక్షల పనులు చేసే అర్హత ఉన్న వారు 50 మంది మాత్రమే ఉన్నారు. మ్యానువల్‌గా ఈ పనులు చేపడితే అప్పటి వరకు పూర్తయ్యే అవకాశాలు తక్కువే. డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణంలో రెడీమిక్స్ వాడాలని నిర్ణయించారు. అవసరమైతే కాంట్రాక్టర్లకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలని భావిస్తున్నారు..

◆ కరీంనగర్ టౌన్

పనులు పూర్తయ్యేదెలా..?





- వేధిస్తున్న కాంట్రాక్టర్ల కొరత
- కార్పొరేషన్‌కు రూ. 247 కోట్లు మంజూరు
- వివిధశాఖలకు అప్పగింత
- రెడీమిక్స్‌తో సీసీ రోడ్లు పూర్తి చేయాలని నిర్ణయం
- కాంట్రాక్టర్లకు రుణాలిప్పించేందుకు యత్నం

16లో

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు...



ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

- దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఎంపిక
- దసరా వరకు నిర్మాణాలు పూర్తి
- రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

◆ ఇల్లందకుంట

16లో

8న ఐటీ టవర్, అభివృద్ధి పనులకు

శంకుస్థాపన...

- ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్
- అధికారులతో ఎమ్మెల్యే 'గంగుల' సన్నాహక సమావేశం
- భారీ జనసమీకరణ, ఏర్పాట్లపై సమీక్ష

◆ కరీంనగర్ టౌన్

20లో



హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదీ

◆ కరీంనగర్ లీగల్

6లో

మాజీ ఏఎస్ఐ మోహన్‌రెడ్డిపై మరో కేసు...

◆ కరీంనగర్‌క్రైం

6లో

17న హైదరాబాద్‌లో టీపీయూఎంఎస్ సభ

» జిల్లా అధ్యక్షుడు మాదాసి సందీప్

పెద్దపల్లిటౌన్, జనవరి 4: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 17న హైదరాబాద్‌లో నిర్వహించే సభకు జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగులు తరలిరావాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసి సందీప్‌పటేల్ పిలుపు నిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఉద్యో గులకు పీఎఫ్, ఆరోగ్య భీమా, సెలువులు, పెన్షన్, ఇన్స్ రెన్సూ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోమటిపెల్లి రాజేందర్, కొట్టే శంకర్, సతీష్, కొడేటి రాజయ్య, రాజ్‌కుమార్, మోలుమూరి ప్రకాష్‌లున్నారు.

సర్వీసు నిబంధనలు సవరించాల్సిందే..

» టీ ఉద్యోగ జేఏసీ గౌరవాధ్యక్షుడు హరి అశోక్ కుమార్



జగిత్యాల టౌన్, జనవరి 4:

ప్ర : ప్రభుత్వ ఉద్యోగులకు సర్వీస్ నిబంధనలు ఎప్పటి నుంచి అమలులో ఉన్నాయి?

జ : బ్రిటిష్ కాలంలో నిరంకుశంగా రూపొందించిన ఉద్యోగుల సర్వీస్ రూల్స్ నేటికీ కొనసాగుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో ఏళ్ల తరబడి పలుసార్లు ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. సర్వీస్ నిబంధనలు సవ రించాలని ఉద్యో గులందరూ కోరుతున్నారు.

ప్ర : పాత కాలపు సర్వీస్ రూల్స్‌తో ఎలాంటి ఇబ్బందులు ఎదురవు తున్నాయి?

జ : ఉద్యోగుల సర్వీస్ రూల్స్‌లో క్లాసిఫికేషన్ అండ్ కంట్రోల్ అండ్ అప్పీల్ రూల్స్ (సీసీఏ) నిబంధనల్లో పూర్తిగా మార్పు చేయాలి. బ్రిటిష్ పాలకులు విభజించి పాలించడానికి ఏర్పాటు చేసిన ఈ స ర్వీస్ రూల్స్‌లో ఒక ఉన్నతాధికారి కింది ఉద్యోగిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలనే యోచన ఉంటే చాలు. ఎలాంటి కారణాలు లేకుండానే ఆ ఉద్యోగిని సస్పెండ్ చేసే వీలుంది. తమకు ఆసరాగా నిలువని ఉద్యోగులకు సస్పెన్షన్ వేటు వేస్తున్న సంఘటనలు ఉంటున్నాయి. లీవ్ రూల్స్‌లోని ఎన్ఆర్ 67 బ్రిటిష్ కాలపు నిబంధన మేరకు సెలవు పెట్టుకునే అర్హత ఉద్యోగికి ఉన్న లీవ్ రూల్స్‌లోని ఎఫ్ఆర్ 67 బ్రిటిష్ కాలపు నిబంధన మేరకు ఆ సెలవులు మంజూరు చేయక అధికారులు ముప్పు తిప్పలు పెడుతుంటారు. ఉద్యోగులపై అధికారులు పెట్టిన సాధారణ కేసులను మూడు నెలల్లో, క్లిష్టమైన కేసులను ఆరు నెలల్లో పరిష్కరించాల్సి ఉన్నా సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదు. దీంతో పదోన్నతులు నిలిచిపోతున్నాయి.

ప్ర : సీడీఏ నిబంధనల్లో ఎలాంటి మార్పులు కోరుతున్నారు?

జ : ఉద్యోగులు సర్వీస్ రూల్స్‌లో ముఖ్యమైన క్లాసిఫికేషన్ కంట్రోల్ అండ్ అప్పీలు రూల్స్ (సీసీఏ) నిబంధనల్లో పూర్తిగా మార్పులు చేయాలి. సబార్డినేట్ సర్వీస్‌రూల్స్, ఫండమెంటల్ రూల్స్, లాస్ట్ గ్రేడ్ సర్వీస్ రూల్స్, లీవ్ రూరల్స్, తదితర సర్వీస్ రూల్స్‌లన్నింటిల్లో స మూలంగా మార్పులి. ఉద్యోగులకు ప్రస్తుతం 32 రకాల వేతన విధానాలు అమలులో ఉన్నాయి. వీటన్నింటిని సవరించి క్యాడర్‌వారిగా అన్ని శాఖల్లో ఒకే విధమైన నిబంధనలు అందబాటులోకి తేవాలి.

ప్ర : క్రమశిక్షణ కేసుల్లో అధికారులు నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి? అవినీతి ఆరోపణలు ఉన్నాయి. మీరేమంటారు?

జ : చిన్న చిన్న పొరపాట్లకు నిబంధనలకు విరుద్ధంగా ఛార్జ్ మెమోలు ఇచ్చి, చిన్న చిన్న కేసుల్లో సైతం అభియోగాలు పెండింగ్‌లో ఉన్నాయనే సాకుతో పదోన్నతులు నిరాకరిస్తున్నారని ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ విషయంలో ట్రిబ్యునల్ కోర్టుల తీర్పులు కూడా పక్కన పెడుతున్న అధికారులు కూడా ఉన్నారు. అక్కడక్కడ కొందరు అధికారులు లంచాలు ఆశిస్తున్నట్లు క్రమశిక్షణ కేసులు ఎదుర్కొంటున్న బాధిత ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. క్రమశిక్షణ, సర్వీస్ రూల్స్ కేసులు ఏళ్ల తరబడగి పరిష్కారం కాకపోవడంతో పదోన్నతులు కోల్పోతున్నారు. దీంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. నిర్దేశిత కాలంలో క్రమ శిక్షణ కేసుల విచారణ పూర్తి చేసి ఆ ఉద్యోగులకు న్యాయం చేయాలి.

ప్ర : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ సర్వీస్ రూల్స్ మారుస్తామని ప్రకటించారు? ఎంత వరకు వచ్చింది?

జ : సీఎం కేసీఆర్ ఉద్యోగుల సర్వీస్‌రూల్స్ సరళతరం చేయడానికి సీనియర్ ఐఏఎస్ అధికారి రాజేశ్వర్ తివారీ నేతృత్వంలో నలుగురు సభ్యుల కమిటీ వేశారు. మూడు సంవత్సరాలు కావస్తున్నా ఎలాంటి పురోగతి లేదు. ఇటీవల కేరళ ప్రభుత్వం బ్రిటిష్‌రూల్స్‌ను మార్చి, సవరించి సరళతరం చేసింది. ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపయుక్తమైన సర్వీస్ రూల్స్ ప్రవేశపెడుతుందని ఉద్యోగులు ఆశతో ఉన్నారు.

సీసీఎల్స్, ఆర్జిత సెలవుల మంజూరు.. నిబంధనలు..



కరీంనగర్ టౌన్, జనవరి 4: నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పీఆర్)సర్వే విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు తొమ్మిదేసి రోజులు సీసీఎల్స్ మం జూరుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సకల జనుల సమ్మె(ఎస్‌జేఎస్)లో పాల్గొని, అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన 16 సెలవు రోజుల్లో పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులకు 16 రోజుల చొప్పున నగదు చేసుకోవడానికి వీలు లేని ఆర్జిత సెలవులు (ఈఎల్స్) మంజూరుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోల అవగాహన కోసం ఎన్‌పీఆర్ సీసీఎల్స్, ఎస్‌జేఎస్ ఇఎల్స్ మంజూరు, వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్ర త్తల గురించి టీఆర్‌టీఎ ఫ్ జిల్లాశాఖ అధ్యక్షుడు ఎం ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి రెంటాల రమణారెడ్డి వివరించారు.

● ఎన్‌పీఆర్ సర్వే చేసిన ప్రతి టీచర్‌కు తొమ్మిది రోజుల చొప్పున సీసీఎల్స్ నిల్వ చేయాలి. ఒక విడతకు గరిష్ఠంగా ఏడు సీసీఎల్స్ మాత్రమే నిల్వ చేయలనే నిబంధన ఇక్కడ వర్తించదు. నిల్వ చేయాల్సిన రోజుల సంఖ్యను నిర్దేశిస్తూ జారీ అయిన ఉత్తర్వుల మేరకు అర్హత ఉన్న టీచర్లందరికి తొమ్మిదిరోజుల చొప్పున సీసీఎల్స్ నిల్వ చేయాల్సిందే.

● పది రోజులకు మించకుండా సాధారణ సీఎల్స్, ప్రత్యేక సీఎల్‌లతో కలిసి సీసీఎల్స్ పెట్టుకోవచ్చు. ఒకేరోజు ఉదయంపూట సీఎల్, మధ్యాహ్నం పూట సీసీఎల్ మంజూరు చేయవచ్చు. ఆకస్మికేతర సెలవు (ఓసీఎల్)తో కలిసి సీసీఎల్ మంజూరు చేయకూడదు.

● సీసీఎల్ మంజూరుకు ముందు... తర్వాత... మధ్యలో ఉన్న మొత్తం సెలవు రోజులు మినహాయించి, కేవలం నికర పనిదినాలకే సీసీఎల్ మంజూరు చేయాలి. వ్యవధి పది రోజులు మించకూడదు.

● నిల్వ చేసిన రోజు నుంచి ఆర్నెళ్లలోగా సీసీఎల్స్ వాడుకోవాలి. లేకుంటే మురిగిపోతాయి.

● ఒక క్యాలెండర్ సంవత్సరంలో పది రోజులకు మించి సీసీఎల్స్ మంజూరు చేయరాదు. సీసీఎల్ సగం రోజుకు కూడా మంజూరు చేయవచ్చు.

● కార్యాలయంలో సబార్డినేట్‌గా ఉండే గెజిటెడ్ అధికారులు కూడా మిగతా ఉద్యోగుల్లాగే సీసీఎల్స్ పొందవచ్చు. కానీ కార్యాలయంలో స్వతంత్రులుగా ఉండే హైస్కూల్ హెడ్‌మాస్టర్, ఎంఈవోలు, డీఈవో, ఆపై స్థాయి అధికారుల అనుమతితో సెలవు రోజుల్లో పనిచేసినప్పుడు మాత్రమే సీసీఎల్స్‌కు అర్హులవుతారు.

● సెలవుల్లో శిక్షణ పొందే ఉపాధ్యాయులకు జారీ చేసే అటెండెన్స్ సర్టిఫికెట్లలో సీసీఎల్స్ పొందడానికి అర్హులని పేర్కొన్న పక్షంలోనే సీసీఎల్స్‌కు అర్హులవుతారు.

● సీఎల్స్, సీసీఎల్స్‌తోకలిపి ఎస్‌జేఎస్ ఈఎల్స్ పెట్టుకోరాదు. ఆకస్మికేతర సెలవు(ఓసీఎల్)తో కలిపి పెట్టుకోవచ్చు.

● ఈఎల్స్ సగం రోజుకు మంజూరు చేయవద్దు. గరిష్టంగా ఎన్ని రోజులైనా మంజూరు చేయవచ్చు. ఈఎల్స్ మంజూరుకు ముందున్న సెలవులను ప్రిఫిక్స్‌చేసి, తర్వాత ఉన్న సెలవులను సఫిక్స్ చేయాలి. ప్రిఫిక్స్, సఫిక్స్ చేసిన రోజులను మినహాయించి మిగతా రోజులకు మాత్రమే ఈఎల్స్ మంజూరు చేయాలి.

● శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులు సెలవు పెట్టిన సందర్భాల్లో కొంతమంది అధికారులు మధ్యలో ఉన్న ఆదివారాన్ని మినహాయించి, మిగతా రెండు రోజులకు మాత్రమే ఈఎల్స్ మంజూరు చేస్తున్నారు. ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధం. మధ్యలో ఉన్న సెలవు రోజులకు ఈఎల్స్ మంజూరు చేయాల్సిందే.

పింఛన్ సౌకర్యం లేని నవోదయ విద్యాలయ సమితి

» 30 ఏళ్లుగా ఉపాధ్యాయులు, సిబ్బంది పోరాటం

» సంఘానికి లభించని గుర్తింపు



చొప్పదండి,జనవరి 4: గ్రామీణ ప్రాంత విద్యార్థులను అత్యున్నత స్థాయిలో తీర్చిదిద్దే నవోద య విద్యాలయ ఉపాధ్యాయులు, సి బ్బంది పింఛన్ సమస్యతో సతమతమవుతున్నారు. ఏళ్ల క్రితం ఓ ఉన్నతాధికారి చేసిన తప్పునకు దేశ వ్యాప్తంగా 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది పింఛన్‌కు దూరమయ్యారు. 1986లో విద్యాలయం ప్రాంభ సమయంలో సిబ్బందికి పింఛన్ అవసరం లేదంటూ ఆ ఉన్నత అధికారి కేంద్ర ప్రభుత్వానికి ఆప్షన్ ఇవ్వడంతో పింఛన్ లేకుండా పోయింది. అప్పటి నుంచి 30 ఏళ్లకు పైగా ఉపాధ్యాయ, ఉద్యోగులు పింఛన్ కోసం చేసిన పోరాటాలు ఫలించడం లేదు. 30 ఏళ్ల పాటు దేశంలో వివిధ ప్రాంతంలో పనిచేసి పదవీ విరమణ చేసిన సిబ్బందికి కనీసం ఫ్యామిలి పెన్షన్‌తో పాటు ఉచిత వైద్య సదుపాయాలు లేకుండా పోయాయి. ఎంపీలను మొదలుకొని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రులకు అనేక సార్లు సంఘం తరుపున వినతి పత్రాలు సమర్పించిన ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. అఖిల భారత నవోదయ విద్యాలయాల సిబ్బంది సంఘం (ఎఐఎన్ వీఎస్ఎ)గా ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సంఘంగా పోరాటాలు చేస్తున్నారు. ఈ సంఘానికి కేంద్ర ప్రభుత్వం కనీసం గుర్తింపు ఇవ్వ లేదు.



యాజమాన్యం మానవత్వంతో స్పందించాలి..

● అంబటి కరుణాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగి

నవోదయ విద్యాలయ సిబ్బంది దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎన్ని పోరాటాలు చేసిన సమ్మెలు, విజ్ఞాపణలు చేసిన యజమాన్యం స్పందించడం లేదు. సంఘానికి కనీస గుర్తింపును ఇవ్వడం లేదు. సిబ్బంది సేవలను గుర్తించి పింఛన్, ఉచిత వైద్య సదుపాయాలను కల్పించాలి. మానవత్వంతో స్పందించాలి..

కాంగ్రెస్‌పార్టీ దిష్టి బొమ్మ దహనం

గణేశ్‌నగర్, జనవరి 4: లోక్‌సభలో తక్షణ తలాక్ రద్దు బిల్లుకు మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో మాత్రం మద్దతు ఇవ్వకుండా సెలక్ట కమిటీకి పంపాలని లేనిపోని మాటలు చెప్పుతూ బిల్లును పాసు కాకుండా చేస్తున్నందుకు నిరసనగా బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో తక్షణ తలాక్‌రద్దు బిల్లును ఆమోదం తెలిపిన తర్వాత రాజ్యసభలో ఊసరవెల్లిలా రంగులు మారుస్తుందన్నారు. తక్షణ తలాక్ రద్దు బిల్లుపై రాజ్యసభలో గులాంనబీ ఆజాద్ మాట్లాడుతూ మేం ఈ బిల్లుకు వ్యతిరేకం కాదు అంటూ సెలక్ట కమిటీకి పంపాలని పట్టు పడుతున్నారన్నారు. దీని అసలు ఉద్దేశ్యం బిల్లును అడ్డుకోవడమే అన్నారు. ఇటువంటి పనులను కాంగ్రెస్‌పార్టీ వెంటనే నిలిపి పూర్తి మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ముస్లిం మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రియాజుద్దీన్, అజార్, అతిక్, ఆస్లాం, ప్రవీణ్‌రావు, గాజుల స్వప్న, జిత్తు, రాజు, ఫిరోజ్, సాజిద్, అశోక్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ అధికారి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్, జనవరి 4: జిల్లా సైన్స్ అధికారి నియామకం కోసం అర్హత గల సైన్స్ స్కూల్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ బోధించు స్కూల్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నవారు తమ ప్రదర్శన వివరాలతో పాటు సైన్స్ ఎగ్జిబిషన్స్, సైన్స్‌ఫెయిర్, సెమినార్లలో పాల్గొన్న అనుభవం గలవారు తమ పాఠశాల విధులతోపాటు ఎక్కువ సమయం కేటాయించగలిగి, కంప్యూటర్, ఈ-మెయిల్స్, నెట్ బ్రౌసింగ్ పరిజ్ఞానం కలవారు తమ పూర్తి వివరాలు, ఆధారాలతో ఈ నెల 9వ తేదీలోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

రెస్టారెంట్, హోటళ్లపై టాస్క్‌ఫోర్స్ దాడులు

» ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్‌కు శాంపిళ్ల తరలింపు

» ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు, టాస్క్‌ఫోర్స్ అధికారులు



క్వాలిటీ ఇన్ రెస్టారెంట్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఫుడ్‌ఇన్‌స్పెక్టర్

కరీంనగర్ క్రైం, జనవరి 4: కరీంనగర్‌లోని పలు రెస్టారెంట్లు, హోటళ్లపై కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ల బృందం గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కరీంనగర్‌లోని రెస్టారెంట్లలో సరైన జాగ్రత్తలు పాటించకుండా పాచిన, కుళ్లిన ఆహారపదార్థాలు, మాంసం వడ్డిస్తున్నారని, తినే బిర్యానీ, ఆహారంలో తాళ్లు, వెంట్రుకలు, పురుగులు వస్తున్నాయని అందిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఈ దాడులు నిర్వహించింది. టాస్క్‌ఫోర్స్ టీం, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో యుక్తంగా పెద్దపల్లి బైపాస్ రోడ్‌లోని మహమ్మద్ కాలీద్ అసాద్‌కు చెందిన క్వాలిటీ ఇన్ రెస్టారెంట్‌పై దాడి చేసి భారీ మొత్తంలో కుళ్లిన, పాచిన పదార్థాలను గుర్తించారు. 3 నుంచి 4 రోజులుగా నిల్వ ఉంచిన మాంసం, బిర్యానిని కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు గుర్తించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆ ఆహారపదార్థాలను వెంటనే సీజ్ చేసి, పాడైన ఆహారపదార్థాలను బయటకు తీసుకెళ్లి పారబోశారు. కుళ్లిపోయిన ఆహారపదార్థాలకు సంబంధించిన శాంపిళ్లను సేకరించి వాటిని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరికి పంపించారు. ల్యాబ్ నివేదిక అందిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐలు ఎస్ శ్రీనివాసరావు, కిరణ్‌లు తెలిపారు.

మా అభిరుచి ఫ్యామిలీ దాబాపై..

జగిత్యాల రోడ్‌లోని మహమ్మద్ నిజాముద్దీన్‌కి చెందిన ఫ్యామిలీ దాబాపై టాస్క్‌ఫోర్స్, ఫుడ్‌ఇన్‌స్పెక్టర్‌తో పాటు దాడి చేసి భారీగా కుళ్లిన, పాచిన, కొన్ని రోజులుగా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను గుర్తించారు. ఈ ఆహారపదార్థాలకు సంబంధించిన నమూనాలను సేకరించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. హోటల్‌లో భారీగా కుళ్లి పోయిన, ఆరోగ్యానికి హానికరంగా ఉన్న ఆహారపదార్థాలపై అభిరుచి హోటల్‌పై కేసు నమోదు చేశారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌరస్తాలోని హరిడి సందీప్‌శెట్టికి చెందిన గీతాభవన్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేయగా హోటల్‌లో ప్రమాణాలు పాటిస్తూ కిచెన్ సక్రమంగా ఉండి నాణ్యత పాటించగా సంతృప్తి వ్యక్తం చేశారు. టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిరంతరం కల్తీలపై దాడులు కొనసాగుతాయని టాస్క్‌ఫోర్స్ సీఐలు ఎస్. శ్రీనివాసరావు, కిరణ్‌లు తెలిపారు.

ఇప్పటికైనా వ్యాపారులు ఎలాంటి కల్తీలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని లేనట్లయితే చట్ట ప్రకారం తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి వాటిపై సమాచారం ఉన్నా టాస్క్‌ఫోర్స్ అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐలు శ్రీనివాసరావు, కిరణ్, ఎస్‌ఐ నాగరాజు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రనాథ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అనిల్, రాజశేఖర్, వసీం, రమేశ్, సురేష్, శేఖర్, మనోజ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి

» రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కరీంనగర్ లీగల్, జనవరి 4: తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల క్యాలెండర్ 2018ను కరీంనగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడు హరి మోహన్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో చాలామంది న్యాయవాదులు నష్టపోయారని న్యాయవాదులంతా ఏకమై సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. 41 సీఆర్‌పీసీ చట్ట సవరణను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సరైన ఉత్తర్వులను పోలీసుశాఖకు పంపించి న్యాయవాదులకు అనుగుణంగా మార్పులు చేయించాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం ఎవరైనా న్యాయవాది మరణిస్తే మూడు లక్షల చెల్లిస్తున్నారని, దీనిని 15 లక్షల వరకు పెంచేందుకు కృషి చేయాలని, న్యాయవాదులకు సంబంధించిన పలు విషయాలను గవర్నర్‌కు కూడా ఫెడరేషన్ సభ్యులు సంప్రదింపులు జరిపారని తెలిపారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డుల గురించి ప్రతిపాదనలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అవసరముందన్నారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు ఐదువేల చొప్పున ఉపకార వేతనం, వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తూ హైదరాబాద్‌లో అకాడమీ ఏర్పాటు చేసి వృత్తినైపుణ్యం గురించి ఆరు నెలలపాటు శిక్షణ ఇప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులపై దాడుల సంఘటన వివరాలను వెంటనే ఫెడరేషన్‌కు తెలియపరిస్తే హైదరాబాద్‌లో సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు, హోంశాఖ మంత్రితో చర్చలు జరిపి దిగువస్థాయి అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కోర్టులో న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణరావు వివరించగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘునందన్ రావు, ఉపాధ్యక్షుడు పీవీ రాజ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు జగ్గారావు, ఆవునూరి అశోక్, కుమార్, కనుకుల సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో రూ. రెండు వేల నకిలీ నోటు



హుజూరాబాద్ టౌన్, జనవరి 4: హుజూరాబాద్‌లో రూ. 2వేల నకిలీనోటు లభ్యమైంది. పట్టణంలోని సూపర్‌బజార్‌లో గల వస్త్ర వ్యాపారికి దొంగనోటుతో దుస్తులు కొనుగోలు చేశారు. అయితే దీనిని గమనించని సదరు వ్యాపారి వరంగల్ రోడ్‌లో గల ఓ కిరాణం షాపులోకి సామాను కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. వస్తువులు కొనుగోలు చేసిన అనంతరం ఆ వ్యాపారి రూ. 2వేల నోటును పరిశీలించగా అది దొంగ నోటుగా తేలింది. ఆ నోటుకు సెక్యూరిటీ ప్యూచర్స్, గాంధీ బొమ్మ, ఆర్‌బీఐ థ్రెడ్ లేదు. అదే విధంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంగ్లీసు అక్షరాలు కలరు వెలిసి ఉంది. వీటిని గమనించిన సదరు వ్యాపారి దొంగనోటుగా తేల్చారు. దీంతో ఆ బాధితుడు లబోదిబోమన్నాడు. కాగా హుజూరాబాద్‌లో రూ. 2వేలు, రూ. 500నోట్లు నకిలీవి చలామణి అవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.



రూ. 2 వేల నకిలీ నోటు

'9లోపు అన్‌ట్రైన్డ్ అభ్యర్థులు కళాశాలల్లో రిపోర్టు చేయాలి'

కరీంనగర్ టౌన్, జనవరి 4: ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు జాతీయ ఓపెన్ స్కూల్ సంస్థ(ఎన్ఐఓఎస్) ద్వారా దూర విద్యా కోర్సుకు దరఖాస్తు చేసుకున్న వారికి కళాశాలలు కేటాయించినట్లు జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోపు కేటాయించిన కళాశాలల్లో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. కళాశాల కేటాయింపు వివరాలు, సంబంధిత మండల విద్యాధికారి కార్యాలయంలో తెలుసుకోవాలని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాల కో-ఆర్డినేటర్లను సంప్రదించాలన్నారు.

కరీంనగర్

అయ్యప్ప ఆలయంలో పడిపూజ

కరీంనగర్ కల్చరల్, జనవరి 4: భగత్‌నగర్ అయ్యప్ప దేవాలయంలో గురువారం రాజవీరు-సరస్వతి దంపతులు పడిపూజ నిర్వహించగా దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, వేములవాడ దేవస్థానం ఈవో దూస రాజేశ్వర్-శాంత దంపతులు దీక్షాపరులకు భిక్ష ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు పంజాల వేణుగోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్వరాచారి అర్చకులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న రాజేశ్వర్

వార్తలు

ఇద్దరు మందుబాబులను పట్టుకున్న లేక్ పోలీసులు

కరీంనగర్ క్రైం, జనవరి 4 : కరీంనగర్ శివారు మానేరు జలాశయం పరిసరాల్లో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరిని గురువారం పట్టుకున్నామని లేక్ ఠాణా ఎస్‌ఐ రవి తెలిపారు. జనగామ జిల్లా తరిగొప్పులకు చెందిన భూక్యా మహేష్, భూక్యా రాజన్నలను పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడిన ఇద్దరిపై కరీంనగర్ ఒకటో ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు.

● డ్రోన్ ఆపరేషన్‌లో పట్టుబడిన మందుబాబులు

కరీంనగర్ మండలం ముగ్ధుంపూర్ శివారులో గురువారం డ్రోన్ కెమెరా ఆపరేషన్‌లో ముగ్గురు మందుబాబులు పట్టుబడ్డారు. ముగ్ధుంపూర్‌కు చెందిన కె సుధాకర్, ఎన్ వంశీ, కరీంనగర్‌లోని మారుతీనగర్‌కు చెందిన టి వెంకటేష్‌లు పట్టుబడగా వారిపై కరీంనగర్ రూరల్ ఠాణాలో కేసులు నమోదయ్యాయి.

ఎక్సైజ్ ఈడీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సీఐ

కరీంనగర్ అర్బన్, జనవరి 4 : గుడుంబా నియంత్రణ, స్పటికం అక్రమ రవాణాలను అరికట్టేందుకు కరీంనగర్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో సీఐగా పనిచేస్తున్న కె విజయ్‌కుమార్‌కు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ గురువారం ప్రశంశాపత్రాన్ని అందజేశారు. హైదరాబాద్ ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో సీఐ విజయ్‌కుమార్‌ను ఈడీ అభినందించి ప్రశంశాపత్రంతోపాటు మెమెంటోను అందజేశారు. గతంలో ఖమ్మం


ఎక్సైజ్ ఈడీ నుంచి ప్రశంసాపత్రం తీసుకుంటున్న ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్

ఎక్సైజ్ ఠాణా ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన సమయంలో గుడుంబా నిర్మూలనకు తయారీదారులపై కేసులు నమోదు చేయటంతోపాటు పీడీ యాక్ట్ నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ విజయ్‌కుమార్‌ను కరీంనగర్ ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది అభినందించారు.

ఆర్థిక సహాయం

గణేశ్‌నగర్, జనవరి 4: ఇటీవల విద్యుత్‌శాఖలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తూ మృతిచెందిన గొట్టె రమేశ్ (గ్రేడ్-2), రాజ్‌కుమార్ (గ్రేడ్-1) కుటుంబాలను తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ 52 ఆధ్వర్యంలో ఎస్‌ఈ, డీఈల చేతుల మీదుగా గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకోండి

» ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, జనవరి 4: తెలంగాణ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం పెట్టుకోవాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హామీఇచ్చారు. గురువారం రెండు కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సర్దార్‌రవీందర్‌సింగ్, కమిషనర్ కె.శశాంక, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్, డివిజన్ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హౌసింగ్‌బోర్డుకాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కరీంనగర్‌కు, బొమ్మకల్ గ్రామపంచాయతీకి శివారున ఉన్న ఈ హౌసింగ్‌బోర్డు కాలనీలో కనీస వసతులు కూడా లేవని, రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే అభివృద్ధి సాధ్యమైందనే విధంగా హౌసింగ్


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల, మేయర్ రవీందర్‌సింగ్

బోర్డుకాలనీలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు. రోడ్డు విస్తరణకు కాలనీకి చెందిన అజీజ్ తన సొంత భూమి మూడు గుంటల స్థలాన్ని ఇచ్చారని అభినందించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఈ కరీంనగర్ మనది, ఈ కాలనీ మనది, దీని అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చే 8,9 నెలల్లో ప్రజలు హర్షించే విధంగా రోడ్లు, పైపులైన్ల వంటి అభివృద్ధి పనులను చేపడతామని చెప్పారు. ఇప్పటికే రూ.7.30 కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందించామని, మరో 10 కోట్లనుకూడా మంజూరీ చేయించి హౌసింగ్ బోర్డుకాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు నేతికుంట కళావతి, సాదవేణి సుజాత, బోనాల శ్రీకాంత్, బండారి వేణు, నలువాల రవీందర్, వై.సునీల్‌రావు, కో-అప్షన్ సభ్యుడు బాబ్జానీ, నాయకులు నేతికుంట యాదయ్య, ఎడ్ల అశోక్, సాదవేని శ్రీనివాస్, చల్ల హరిశంకర్, వాడె వెంకట్‌రెడ్డి, తిరుపతినాయక్, నారదాసు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



మార్కెట్‌లో తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ కె.శశాంక

కరీంనగర్ టౌన్, జనవరి 4: స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక గురువారం నగరంలోని ప్రధాన కూరగాయల మార్కెట్, చేపల, మాంసం మార్కెట్లను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన అపరిశుభ్రంగా ఉన్న వ్యాపార సంస్థలను చూసి ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్లపై పడేసిన మాంసం ముక్కలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేస్టేజీ ఉంటే చెత్తబుట్టల్లో వేసి నేరుగా రిక్షా లేదా ట్రాక్టర్‌లో వేయాలిగానీ ఇలా రోడ్లపై వేయడం సరికాదని సూచించా రు. చెడిపోయిన, కుళ్లిన కూరగాయలను చెత్తబుట్టల్లో వేయాలని, రోడ్లపై వేయడం సరికాదని చెప్పారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారి విధిగా స్వచ్ఛతను పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడిచెత్తను వేర్వేరుగా రిక్షా లేదా ట్రాక్టర్లకు ఇవ్వాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ సంచులను వినియోగించవద్దన్నారు. ప్రతి వ్యాపారి విధిగా స్వచ్ఛతను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ గౌతమ్‌రెడ్డి, ఏసీపీ వందనం, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

దీపిక లఘుచిత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ కల్చరల్, జనవరి 4: ప్రేమలు-వాటి పర్యవసనాలు అనే అంశంపై ఎస్‌బీ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై బండారి శ్రీకాంత్ దర్శకత్వ, నిర్మాణ సారథ్యంలో తీస్తున్న దీపిక లఘుచిత్రాన్ని(షూటింగ్) గురువారం మంకమ్మతోటరాజీవ్ మున్సిపల్ పార్కు ఆవరణలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు సందేశాత్మకంగా ఉండే లఘుచిత్రాలను తీసున్న శ్రీకాంత్ అభినందనీయుడన్నారు. రాజీవ్ కనపర్తి హీరోగా, రమ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ బండారి అంకయ్య, నాయకులు దిండిగాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


దీపిక లఘుచిత్రానికి క్లాప్ కొడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

'తిరుపతిరావు కమిటీ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి'

టవర్‌సర్కిల్, జనవరి4: ప్రైవేట్ పాఠశాలలు తమ ఫీజులు విద్యార్థుల నుంచి 10 శాతం పెంచి తీసుకోవచ్చన్న తిరుపతిరావు కమిటీ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అనిల్ ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలను దో చుకుంటున్నాయన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించకుండా ఫీజులను పెం చుకోవచ్చునని కమిటీ నిర్ణయం తీసుకోవ డం శోచనీయమన్నారు. టీఆర్ఎస్ ప్రభు త్వం ఓ వైపు కార్పొరేట్ విద్యను రద్దుచేస్తామని చెబుతూనే ఇటువంటి కమిటీలతో ప్రైవేటీకరణను ప్రోత్సహించడం విడ్డూరం గా ఉందన్నారు. వెంటనే తిరుపతిరావు క మిటీని రద్దుచేసి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, లేకపోతే పీడీఎస్‌యూ వి ద్యార్థులను కలుపుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

గురుద్వార్‌లో స్వచ్ఛత సిక్కుల బాధ్యత

» నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

కరీంనగర్ టౌన్, జనవరి 4: గురుద్వార్‌లో స్వచ్ఛత సిక్కులకు అప్పగించేందుకు ఒకటిగా చేస్తున్నామని నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా గురువారం 16వ డివిజన్‌లోని గురుద్వార్‌లో ఆ డివిజన్ కార్పొరేటర్ కమల్‌జిత్‌కౌర్ సోహెన్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత అవగాహనా సమావేశానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పాకిస్తాన్ నన్‌కాన మున్సిపాలిటీ పరిధి గురుద్వార్‌లో సానిటేషన్ అక్కడి మున్సిపాలిటీ చేయదని, కమిటీలు వేసుకుని సర్దార్‌జీలే సానిటేషన్ పనులు చేసుకుంటారన్నారు. ఇంగ్లాండ్ నుంచి వచ్చిన సిక్కులు వాళ్ల నిధులతో కమిటీ వేసుకుని సానిటేషన్ నిర్వహించుకుంటారన్నారు. సిక్కుల పవిత్ర దేవాలయం గురుద్వార్ శుభ్రంగా ఉండాలని, ఆ ప్రాంతాన్ని సందర్శించే వారూ శుభ్రతను పాటించాలని, స్వయంగా సిక్కులే శుభ్రతను పాటిస్తారని చెప్పారు. అదేవిధంగా ఇక్కడా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో కమ్యూనిటీలను, వార్డు ప్రజలను స్వచ్ఛత కోసం ఒక్కటిగా చేస్తున్నామని చెప్పారు. కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఎవరికివారు వారి వాడలను శుభ్రంగా ఉంచుకుంటే వారికి మంచి పేరురావడంతోపాటు నగరానికి మంచి మార్కులు వస్తాయన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి నేరుగా రిక్షా, ట్రాక్టర్‌కు ఇవ్వాలని, రోడ్లపై వేస్తే ఆ వీధులు అపరిశుభ్రంగా ఉండి అనారోగ్యాలకు కారణమవుతాయని చెప్పారు.

రోడ్లపై చెత్త వేయకుండా రిక్షాల్లో వేయడం నగర ప్రజలుగా మన బాధ్యత అని మేయర్ అన్నారు. తడిచెత్తతో వర్మీకాంపోస్టు తయారు చేస్తున్నామని చెప్పారు. నగరాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ కె.శశాంక స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిక్కు మతపెద్దలు, సిక్కులు పాల్గొన్నారు.


సిక్కుకులస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ రవీందర్‌సింగ్, కమిషనర్ కె.శశాంక

‘ప్రొఫెసర్ సుజాతపై విమర్శలు తగదు’

హుజూరాబాద్, జనవరి 4: శాతవాహన యూనివర్సిటీలో జరిగిన సంఘటనలో ప్రొఫెసర్ సుజాత ప్రమేయం లేనప్పటికీ దళితులపై కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే ఆఘటనలోకి లాగుతున్నారని డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సొల్లు బాబు అన్నారు. గురువారం హుజూరాబాద్‌లో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగతంగా విమర్శిస్తున్నవారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు దశరథం, కోయిల్‌కార్, బాలాజీ, బాలాజీ, రవి, ఎంఏ సలీం పాల్గొన్నారు.

ఆధార్ ఉంటేనే ఎరువులు



బయోమెట్రిక్ పద్దతి ద్వారా రైతుల ఎరువులు కొనుగోలు

హుజూరాబాద్, జనవరి 4: ఎరువుల సబ్సిడీ పక్కదారి పట్టకుండా ఉండేందుకు గాను ఆధార్‌తో అనుసంధానం చేశారు.ఈనెల 1 నుంచి ఎరువులు కొనాలంటే తప్పనిసరిగా రైతులు ఆధార్, వేలిముద్రలు వేస్తున్నారు. ఇప్పటికే రైతులు యాసంగి కోసం ఎరువులను తీసుకెళ్తున్నారు. నెలరోజుల క్రితం నుంచే వ్యవసాయాధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. దీంతో రైతులు కూడా ఆధార్‌కార్డును తమ వెంట తెచ్చుకుంటున్నారు. సహకార సంఘాలలో కూడా ఎరువుల విక్రయాలు బయోమెట్రిక్ విధానంతో పాటు ఆధార్‌ను అనుసంధానం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ చర్యలు తీసుకుందని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. హుజూరాబాద్ డివిజన్ పరిధిలోశంకరపట్నం, సైదాపూర్, వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల్లో సుమారు 42 వరకు ఎరువుల దుకాణాలున్నాయి. అన్ని దుకాణాలలో ఆధార్‌కార్డు ఉంటేనే దుకాణాదారులు ఎరువులు అందజేస్తున్నారు. రైతు వారీగా ఎన్ని ఎరువుల కొనుగోలు చేశారనే వివరాలు నమోదవుతాయి. రైతులకు ఎలాంటి నష్టం ఉండదని హుజూరాబాద్ ఏడీఏ దామోదర్‌రెడ్డి తెలిపారు.

రైతులు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలి

● **కేతిరి దామోదర్‌రెడ్డి, ఏడీఏ, హుజూరాబాద్**



ఎరువుల కోసం రైతులు వస్తే తప్పకుండా ఆధార్‌కార్డుతో పాటు వేలిముద్ర వేస్తేనే దుకాణదారులు ఎరువులు ఇస్తారు. ఎరువుల సబ్సిడీ పక్కదారి పట్టకుండా ఉండేందుకే కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతిరైతు అవసరానికి మాత్రమే ఎరువులను తీసుకెళ్లాలి. డివిజన్‌లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

మందకృష్ణను విడుదల చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న నాయకులు

హుజూరాబాద్‌టౌన్, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్‌లు వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా,రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లునుచట్టబద్దత కల్పించాలన్నారు.కార్యక్రమంలో నాయ కులు కాళేశ్వరపు సాల్‌మోన్‌మాదిగ, మారపెల్లి శ్రీనివాస్‌మాదిగ, తాండ్ర శ్రీనివాస్‌మాదిగ, దేవునూరి రవీందర్, పోచంపల్లి సహాదేవ్ మాదిగ, పాల్గొన్నారు.

వీణవంక: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి వెంకటస్వామి, సంపత్, సదయ్య, మహేందర్, హుజూరాబాద్ జేఏసీ ఇన్‌చార్జీ పత్తి వేణుగోపాల్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం మండల నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు దొగ్గల భాస్కర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, నవీన్, రాజ్‌కుమార్, రమేష్, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రెవెన్యూ ఉద్యోగి మృతి

హుజూరాబాద్, జనవరి 4: మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన నీరటి మాణిక్యం(52) అనే రెవెన్యూ ఉద్యోగి గురువారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మాణిక్యం హుజూరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.రెండు నెలల క్రితం విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి తుమ్మనపల్లి ఎస్సారెస్పీ కెనాల్ డివైడర్‌ను ఢీకొట్టగా కాలువిరిగింది. ఈ క్రమంలో ఇంటి వద్దనే చికిత్స పొందుతుండగా ఈనెల 2వ తేదీన బీపీ, షుగర్ ఎక్కువ కావడంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. పరిస్థితి విషమంగా మారడంతో హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మాణిక్యం మృతి పట్ల ఆర్డీవో చెన్నయ్య, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో క్రిష్ణ ప్రసాద్, నాయకులు సంతాపం ప్రకటించారు.

జమ్మికుంటలో ‘స్వచ్ఛ సర్వేక్షణ్’ బృందం పర్యటన

జమ్మికుంట, జనవరి 4: జమ్మికుంట పట్టణంలో కేంద్రం నుంచి వచ్చిన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం గురువారం పర్యటించింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించారు. అనంతరం నగరపంచాయతీ కార్యాలయంలో అధికారులను కలిశారు.తడి,పొడి చెత్త వేరు చేయడం, చెత్తను సేకరించడం, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను చూశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీటన్నింటి ఆధారంగా పట్టణానికి ర్యాంక్ ప్రకటించడం జరుగుతుందన్నారు.

బృందం సభ్యుల వెంట నగర పంచాయతీ కమిషన్ ఎండి రసుల్, ఏఈ రాజేందర్, టీపీవో నరేష్‌కుమార్‌లు ఉన్నారు.

డాక్టర్ విశ్వనాథరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

హుజూరాబాద్ రూరల్, జనవరి 4: ఎంపీ కెప్టెన్ లక్ష్మికాంతారావు సోదరుడు డాక్టర్ వొడితెల విశ్వనాథరావు మరణించగా అతని కుటుంబ సభ్యులను గురువారం ఓసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర ఇన్‌చార్జి పోలాడి రామారావు పరామర్శించారు.

రైతులు సాగునీటిని వృథా చేయవద్దు

డీబీఎం-16 నుంచి నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు

హుజూరాబాద్ రూరల్, జనవరి 4: రైతులు నీటిని వృథా చేయకుండా పంటపొలాలకు ఉపయోగించుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామశివారులోని ఎస్సారెస్పీ కాలువ ద్వారా డీబీఎం-16 ఉపకాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కాలువలకు మోటార్లు బిగించవద్దని, చివరి ఆయకట్టుకు నీరందేలా రైతులు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మొలుగూరి సరోజన-ప్రభాకర్, టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, నాయకులు చింత శ్రీనివాస్, రాజిరెడ్డి, డి రాము, గోపు కొమురారెడ్డి, ఎంపీటీసీ దండ విక్రమ్‌రెడ్డి, ముక్క రమేష్, కన్నెబోయిన శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ఏఈ యామిని, వర్క్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణమూర్తి, తాజోద్దీన్ పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో చేరికలు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటల

వీణవంక, జనవరి 4:మండలానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీకి చెందిన పలువురు కార్యకర్తలు రాపర్తి అఖిల్ సమక్షంలో హుజూరాబాద్‌లోని మంత్రి నివాసంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రివారికి కండువావేసి, పార్టీలోకి ఆహ్వానించా రు.

అర్హులైనవారికి ‘డబుల్’ ఇళ్లు: ఈటల

జమ్మికుంట రూరల్: ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇళ్లనిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.ఆయన వెంట ఎంపీపీ గంగారపు లత, నగరపంచాయ తీ చైర్మన్ పోడేటి రామస్వామి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమేష్, ఆర్డీవో చెన్నయ్య, ఏపీడీ రాంరెడ్డి, తహసీల్దార్ బావుసింగ్ లు ఉన్నారు.

తక్కళ్లపల్లిని అభినందించిన మంత్రి ఈటల

జమ్మికుంట: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్న రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావును మంత్రి ఈటల రాజేందర్ అభినందించారు. గురువారం జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2018 క్యాలెండర్‌ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కడెం జనార్ధన్, సీఈవో ప్రకాష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎగిత ఆశోక్, మామిడి తిరుపతిరెడ్డి, ముష్క సదయ్య, సంపత్‌రావు, రాజయ్య, తిరుపతి, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్: రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ తన క్యాంపు కార్యాలయంలో జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పట్టణంలోని ఉర్దూ భవన్‌లో తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు.

నిజాయితీని చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్

హుజూరాబాద్, జనవరి 4: హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సీహెచ్ రాజయ్య గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డ్యూటీ చేస్తుండగా అక్కడే ఓ పర్సు కనిపించింది.అందులో రూ. 10వేల విలువ గల సెల్‌ఫోన్, రూ. 3వేల నగదు, జ్యువెల్లరీ లభించాయి. దీంతో పర్సులో ఉన్న ఫోన్ నం బరుకు ఫోన్ రాగా పోలీసులు ఆధారాలు తీసుకొని స్టేషన్‌కు రావాలని తెలిపారు.

సంక్షిప్తంగా

సమావేశం నిర్వహించారు

● **శుభ్రం చేయడం మరిచారు**



పాఠశాలలో పేరుకుపోయిన చెత్తచెదారం

వీణవంక, జనవరి 4: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ సభ నిర్వహించుకోవడంతో పాటు కార్యకర్తలకు భోజనాలు ఆటస్థలంలో ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం ఆటస్థలాన్ని శుభ్రం చేయడం మరిచారు. దీంతో ఆటస్థలమంతా చెత్తచెదారంతో నిండిపోయింది. పందులు సైతం స్వైరవిహారం చేయడంతో విద్యార్థులకు ఆటలు ఆడుకునేందుకు ఇబ్బంది ఏర్పడింది.

నియామకం

సైదాపూర్, జనవరి 4: మండలంలో ఎలబోతారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మ్యాకల రవీందర్‌ను కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరిరవి తెలిపారు. తన నియామకానికి కృషి చేసినా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, జిల్లా నాయకులు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి

వీణవంక, జనవరి 4: మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన కంకణాల ప్రభాకర్‌రెడ్డిని జనవిజ్ఞాన వేదికజిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాంరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు, చెన్నమాధవుని నర్సింహరాజు, గోపు కొంరయ్య, శ్రీనివాస్, సమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

వీణవంక, జనవరి 4: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని సీఎంకు పోస్టుకార్డులు పంపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ కోసం క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ జేఏసీ ఇన్‌చార్జ్జి పత్తి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు జీడీ వెంకటస్వామి, కుమార్ , సంపత్, మహేందర్, పాల్గొన్నారు.

‘టీఆర్ఎస్ గద్దె దిగడం ఖాయం’

జమ్మికుంట, జనవరి 4: తెలంగాణ ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, 2019 ఎన్నికల్లో గద్దె దిగడం ఖాయమని మాజీ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ మక్కన్‌సింగ్ అన్నారు. గురువారం పట్టణంలోని బజాజ్ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లఘుచిత్రం విడుదల

కరీంనగర్ కల్చరల్, జనవరి 4: పర్యావరణ పరిరక్షణ, హరితహారంపై నగరంలోని అరేనా ఎనిమేషన్ సంస్థలో విద్యార్థు లు నిర్మించిన ఇయర్-2050-ఇట్స్ అవర్ ఫేట్ త్రీడి లఘుచి త్రాన్ని గురువారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విడుదల చే శారు. కార్యక్రమంలో సాయి తరుణ్‌రావు, వినయ్‌కుమార్, ఫయాజ్, శ్రీధర్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.


పొన్నంతో లఘు చిత్ర బాధ్యులు

వార్తలు

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న సాయిమానేరు పాఠశాల యాజమాన్యం

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 4: గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 7 నుంచి 11 వరకు జరగనున్న జాతీయస్థాయి అండర్ 18 బాలబాలికల బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకునగరంలోని మంకమ్మతోట సాయి మానేరు పాఠశాల విద్యార్థి జి రోహిత్ ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. ఈ నెల 29న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్‌ను గురువారం మానేరువిద్యా సంస్థల చైర్మన్ కడారు అనంతరెడ్డి, డైరెక్టర్ కడారు సునీతారెడ్డి, ప్రిన్సిపల్ సీపీ జాన్సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఎస్‌యూలో మొక్కలు నాటిన ఉపకులపతి

గణేశ్‌నగర్, జనవరి 4 : శాతవాహన విశ్వవిద్యాలయం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెంచాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం యూనివర్సిటీ ఆవరణలో ఉపకులప తి చిరంజీవులు, రిజిస్ట్రార్ ఆచార్య కోమల్‌రెడ్డి బ త్తాయి, మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ప్రొఫెసర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వీసీని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, నరేష్, రవికుమార్, రజిత, డాక్టర్ అనూష, విజయ్, హరికృష్ణ, మధు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను నాటుతున్న వీసీ చిరంజీవులు, రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి

సమస్యలు కనిపించవా...?

ప్రాబ్లం జోన్

- అశోక్‌నగర్‌లో అధ్వానంగా డ్రైనేజీలు
- ప్రమాదకరంగా యూజీడీ చాంబర్లు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో స్థానికులు


అశోక్‌నగర్‌లో డ్రైనేజీల దుస్థితి

అశోక్‌నగర్‌లో మౌలిక వసతులు కరువై స్థానికులు ఇబ్బందులుపడుతున్నారు. డ్రైనేజీలు అధ్వానంగా మారడంతో పారిశుధ్యలోపం నెలకొంది. యూజీడీ చాంబర్లు ప్రమాదకరంగా మారాయి. సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సుభాష్‌నగర్, జనవరి 4: నగరంలోని అశోక్‌నగర్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇప్పటికీ డ్రైనేజీకాల్వలు లేవు. పలు వీధుల్లో రోడ్లు పాడైపోయి చాలా ఇబ్బందికరంగా మారింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేసి పాడైన రోడ్లను బాగుచేయకండా అలాగే వదిలేశారు. దీంతో ఆ దారుల నుంచి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వాహనదారులు తీవ్రఇబ్బందులుపడుతున్నామని చెబుతున్నారు. అండర్‌గ్రౌండ్ పనులతో పాత రోడ్లు పాడైపోయాయి. ఆ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన చాంబర్లు పాడైపోవడమే కాకుండా ప్రమాదకరంగా మారాయి. ఆ దారి నుంచి వెళ్లే వాహనదారులే కాకుండా తోపుడుబండ్ల వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రామిక్సర్, గప్‌చుప్ లాంటి తోపుడు బండ్లవారు కుంగిపోయిన చాంబర్లను గమనించకుండా వెళ్లి పడిపోయారని స్థానికులు తెలిపారు. దాంతో వారి తినుబండారాలు పూర్తిగా నేలపాలైనట్లు వాపోయారు. తమ రోడ్డు బాగుచేయాలని, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు డ్రైనేజీ కాల్వలు లేక గోడను ఆనుకుని మురుగునీరు రోడ్డుపై పారుతుంది. వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత ఇబ్బందిగా మారుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇకనైనా డ్రైనేజీ కాల్వలు నిర్మించాలని కోరుతున్నారు. ఇరుకు వీధులు, పాడైన రోడ్లు, ప్రమాదకరంగా ఉన్న యూజీడీ చాంబర్లతో ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మున్సిపల్ అధికారులు కొత్త రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించడంతోపాటు యూజీడీ చాంబర్లను బాగు చేయాలని అభిప్రాయపడుతున్నారు.


ప్రమాదకరంగా యుజీడీ చాంబర్స్



నాలుగు నెలలుగా తిరుగుతున్నాం...

- జబ్బార్, స్థానికుడు

రోడ్డు బాగుచేయాలని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నాలుగు నెలలుగా తిరుగుతున్నాం. ఎవరూ పట్టించుకోవడంలేదు. చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు సమస్యలు పరిష్కరించాలి.

ప్రమాదకరంగా యూజీడీ చాంబర్లు...

- సయ్యద్ సమీర్, స్థానికుడు

యూజీడీ చాంబర్లు ప్రమాదకరంగా మారాయి. వాటిని గమనించకుండా వెళ్లిన చాలా మంది పడిపోయారు. ఇప్పటికైనా వాటిని బాగు చేయాలి. డ్రైనేజీలు అధ్వానంగా మారాయి.



అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

సుభాష్‌నగర్, జనవరి 4: ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణ చేపట్టాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు గోష్కి అజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. దీనిపై టీఆర్‌ఎస్ స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు జేసి జైల్లో పెట్టారని ఆరోపించారు. అంతేకాకుండా బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆయనను వెంటనే విడుదల చేయాల ని డిమాండ్ చేశారు. దీని కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మందకృష్ణ విడుదలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యవాదులు, అన్నివర్గాల ప్రజలు మూకుమ్మడిగా డిమాండ్ చేయాలని విజ్ఞప్తిచేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాతంగి రమేశ్, గోష్కి శంకర్, నాముండ్ల తిరుపతి, బడుగు నరేష్, మ్యాక రమాకాంత్, సాగర్, గంగరాజు, గసికంటి కుమార్, కనకం నర్సయ్య, అస్తపురం మధు, చంటిబాబు, రాములు, నవీన్, రఘు, వినోద్, తదితరులు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

సుభాష్‌నగర్, జనవరి 4: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని జిల్లా ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవీందర్‌రావు కోరారు. ఈ మేరకు గురువారం కరీంనగర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకుడు ఆలం చంద్రబాబు, మట్ట కిశోర్, బీసులరాజయ్య, సంగినేని వెంకటస్వామి, గావిడి వినోద్, రాళ్ళబండి మల్లేశ్, పోడం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టౌన్-2 విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ప్రారంభం

గణేశ్‌నగర్, జనవరి 4: వావిలాలపల్లిలో గురువారం కరీంనగర్ టౌన్ -2 విద్యుత్ రెవెన్యూకార్యాలయాన్ని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మాధవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్-2, టౌన్-4, టౌన్-6, టౌన్-7 సెక్షన్లు ఈ పరిధిలోకి వస్తాయని తెలిపారు. దీనివల్ల కరీంనగర్ పట్టణ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలతోపాటు సమస్యలకు సత్వర పరిష్కారానికి వీలవుతుందన్నారు. ఇక ముందు విద్యానగర్, మంకమ్మతోట, రాంనగర్, భగత్‌నగర్, కాశ్మీర్‌గడ్డ, కోతిరాంపూర్, రాంచంద్రపూర్‌కాలనీ, సప్తగిరికాలనీ, పద్మనగర్, మార్కండేయనగర్ ప్రాంతాలకు చెందిన వినియోగదారులందరు తమ విద్యుత్ సేవల కోసం కొత్తగా ఏర్పాటైన టౌన్-2 విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలోనే సంప్రదించాలని తెలిపారు. టౌన్-2 అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా తిరుపతి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లుగా భాస్కర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, కాళిదాసు బాధ్యతలు నిర్వర్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆపరేషన్ రాజిరెడ్డి, డీఈ టెక్నికల్ కరీంనగర్ ఈశ్వరప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో రెవెన్యూ అరవింద్, టౌన్-1 ఏఏవో పులి రఘుపతి, ఇఇ సివిల్ శ్రీనివాస్, ఏవో లక్ష్మణ్, సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


టౌన్-2 విద్యుత్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మాధవరావు

మానకొండూర్

శ్రీచైతన్యలో ఎఫ్రానిక్స్ క్యాంపస్ డ్రైవ్

తిమ్మాపూర్, జనవరి 4: స్థానిక శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లోని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎఫ్రానిక్స్‌వారిచే క్యాంపస్ ప్లేస్‌మెంట్ మొదటి డ్రైవ్ గురువారం నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల సెక్రటరీ ముద్దసాని రమేశ్ రెడ్డి అన్నారు. గురువారం 150 మంది విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బాధితుల బైఠాయింపు

శంకరపట్నం, జనవరి 4: మండలంలోని కాచాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం ఎదుట అదే గ్రామానికి చెందిన ముద్దమళ్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి సబ్‌స్టేషన్‌కు తాళం వేసి, విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఐలయ్య మాట్లాడుతూ విద్యుత్ కార్యాలయ నిర్మాణానికి భూమి ఇస్తే తనకు, తన కుమారుడికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. అధికారులు చేసిన మోసానికి ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, సాంస్కృతిక విభాగం చైర్మన్ రసమయి బాలకిషన్ సబ్‌స్టేషన్ కార్యాలయం వద్దకు వెళ్లారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టుటకు అధికారులు తీసుకున్న భూమి, జరిగిన అన్యాయంపై ఐలయ్య ఎమ్మెల్యేకు వివరించారు. న్యాయం చేయాలని కోరారు.

దీంతో ఎమ్మెల్యే సీఎండీ ప్రభాకర్‌రావుతో ఫోన్లో మాట్లాడారు. ఐలయ్య కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.


సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన బాధితులు

'సాగునీటిని చివరి భూములకు అందేలా చూడాలి'

మానకొండూర్, జనవరి 4: రబీ పంటకు ఎల్ఎండీ నుంచి కాకతీయ కెనాల్ ద్వారా సరఫరా చేసే సాగు నీటిని చివరి భూములకు అందేలా చూడాలని ఎస్సారెస్పీ సీఈ శంకర్ అధికారులకు సూచించారు. మండలంలోని ముంజంపల్లి నుంచి గట్టుదుద్దెనపల్లి వరకు కొనసాగుతున్న కాకతీయ కెనాల్‌తో పాటు డీబీఎం 6,7 ఉపకాల్వలను గురువారం పరిశీలించారు. ఏడు రోజుల పాటు ప్రతి రోజు 2200 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసి మరో 8 రోజులు సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఈఈ శ్రీనివాస్, డీఈ అజ్మత్‌అలీ, జేఈ రాంబాబు ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికే శిక్షణ తరగతులు

» టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్

మానకొండూర్, జనవరి 4: కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయిలో బలోపేతానికి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ అన్నారు. మానకొండూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 31 ఎస్సీ నియోజకవర్గాల్లో ఎల్‌డీఎంఆర్‌సీలో భాగంగా బూత్‌స్థాయి కార్యకర్తలకు ఈ నెల 6న మానకొండూర్‌లో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్ నుంచి ముగ్గురు సభ్యుల చొప్పున సుమారు వెయ్యి మంది పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, బెజ్జంకి, గన్నేరువరం మండలాల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, దన్నమనేని నర్సింగారావు, చౌడమల్ల వీరస్వామి, పాశాల మహిపాల్‌రెడ్డి, వెంకన్న ఎస్సీసెల్, యూత్ కాంగ్రెస్, మైనారిటీసెల్ అధ్యక్షుడు గడమల్ల ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆరెపల్లి మోహన్

పింఛన్ కోసం ఇక్కట్లు


బ్యాంక్ ఎదుట అవస్థలు పడుతున్న దివ్యాంగులు

గన్నేరువరం, జనవరి 4: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు పింఛన్ డబ్బుల కోసం గురువారం గుండ్లపల్లి ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జంగపల్లి, హన్మాజీపల్లె , గోపాల్‌పూర్, గునుకుల కొండాపూర్ తదితర గ్రామాలకు గుండ్లపల్లి ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాలు గలవు, జంగపల్లికి చెందిన దివ్యాంగులు హన్మాండ్ల రాజనీర్, కొర్రి హన్మవ్వలు కాళ్లు లేక పోవడంతో బ్యాంకు ఆవరణలో ఇబ్బందులు పడుతున్నారు. సర్వీస్ కేంద్రం వారు పట్టించుకోవడం లేదని మాజీ ఉప సర్పంచ్ గుంటుక లింగయ్య తెలిపారు. నేరుగా పంచాయతి వద్ద పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించుకోవాలి

» ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మాధవరావు

తిమ్మాపూర్, జనవరి 4: విద్యుత్ వినియోగదారులకు బిల్లుల పరంగా ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించుకోవచ్చని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మాధవరావు తెలిపారు. మండలంలోని అల్గునూర్ గ్రామంలో విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని ఎస్ఈ మాధవరావు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్, మానకొండూర్, చిగురుమామిడి, గన్నేరువరం మండలాల విద్యుత్ వినియోగదారులు అల్గునూర్‌లో ప్రారంభించిన ఈఆర్వో కార్యాలయం ద్వారా బిల్లుపరంగా ఎలాంటి సమస్యలున్న పరిష్కరించుకోవాలని తెలిపారు. విద్యుత్ బిల్లులు సైతం చెల్లించుకోవచ్చన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా, రైతు పక్షపాతి

» ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం, జనవరి 4: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా, రైతు పక్షపాతిగా పని చేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మానకొండూర్ ఎమ్మెల్యే, సాంస్కృతిక విభాగం చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండలంలోని కేశవపట్నం పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గద్దపాక, కాచాపూర్ గ్రామాల్లో నిర్మించిన గోదాంలను ఆయన ప్రారంభోత్సవం చేశారు. కరీంపేట గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే రసమయి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కాచాపూర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుకు సకాలంలో రుణాలు అందించేందుకు సహకార బ్యాంకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఎంపీపీ విజయ, జడ్పీటీసీ సంజీవరెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు జెన్నాపురెడ్డి హైమావతి, గుర్రాల తిరుపతిరెడ్డి, పల్లె సంజీవరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకిషన్

'అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి'

మానకొండూర్, జనవరి 4: అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక జడ్పీటీసీ సుగుణాకర్ సూచించారు. మండలంలోని వెల్ది గ్రామంలోని దళిత కాలనీలో గురువారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయాల ప్రవేశం, అంటరానితనం పాటించకుండా గ్రామంలోని వ్యక్తులందరు సోదరాభావంతో కలసి మెలసి జీవించాలని అన్నారు. సీఐ కోటేశ్వర్, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవోలున్నారు.

అనుమతులు లేకుండా జోరుగా ఇసుక అక్రమ రవాణా

» సర్వసభ్య సమావేశంలో చర్చ

చిగురుమామిడి, జనవరి 4: మండలంలోని ఇందుర్తి, రామంచ గ్రామాల మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి, వేకువ జామున ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కల్లు గప్పి ట్రాక్టర్లలో డంప్ చేసి లారీల్లో లోడ్ చేసి జోరుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని చిగురుమామిడి సర్పంచ్ గీకురు రవీందర్ అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తాడూరి కిష్టయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గురువారం ఆంధ్రజ్యోతి పత్రికలో ఇందుర్తి ఎల్లమ్మవాగు నుంచి హైదరాబాద్‌కు జోరుగా తరలిస్తున్న అనే వార్త కథనంపై ఆయన స్పందించా మాట్లాడారు. రాత్రి వేళల్లో ఇష్టా రాజ్యంగా ఇసుక రవాణా జరుగడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మండలంలోని ఒక ప్రధానమైనశాఖ అధికారి నాదేదో నాకిచ్చి మోయతుమ్మెద వాగును అమ్ముకున్న పరవాలేదని, ఎలాంటి వాహనాలను తాము పట్టుకునేది లేదని వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. 1800ల నుంచి 2500ల వరకు రేట్లు పెంచి సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. జడ్పీటీసీ వీరమల్ల చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరీ చేసిన ట్రాక్టర్లు సన్నకారు రైతులకు మాత్రమే ఇవ్వాలని అన్నారు. ఇందుర్తి సర్పంచ్ అందెస్వప్న మాట్లాడుతు నెలలు గడిచినా ఇంకుడు గుంతల బిల్లులు, కూలీల వేతనాలు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గడ్డం సుధాకర్, ఎంపీడీవో ఖాజా మోహినొద్దిన్, సర్పంచ్‌లు పెద్దపల్లి సరోజన, కొత్త వీరవ్వ, మకురం రాజయ్య, రావుల సువర్ణ చారి, కూరెల్ల లత, చెప్యాల వేణు, వైస్ఎంపీపీ ఆకవరం భవాణి, ఎంపీటీసీలు కానవేని కరుణ, జక్కుల రమ, కత్తుల రమేష్‌యాదవ్, ఆకుల మొగిళి, కొండయ్య, తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కిష్టయ్య

సంక్షిప్తం...

సమావేశం

మానకొండూర్, జనవరి 4: మండలంలోని అన్నారం, రంగపేట గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గురువారం స్థానిక సీఐ బిల్లా కోటేశ్వర్ గ్రామస్థులతో సమావేశం అయ్యారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు అందజేయాలని సీఐ కోరారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ

చిగురుమామిడి, జనవరి 4: చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను గురువారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ సంజీవకుమార్ ఆకస్మికంగా సందర్శించినట్లు ఏఎస్సై సత్తు వెంకటేశ్వర్లు తెలిపారు.

'సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు'

గన్నేరువరం: జనవరి 4: మండలంలోని మాదాపూర్ గ్రామంలో గురువారం సేంద్రియ వ్యవసాయం విధానాలపై కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. మాదాపూర్ గ్రామాన్ని పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం కింద ఎంపిక చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడడం వలన భూసారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శరత్‌రావు, తహసీల్దార్ జినుక జయంత్, సర్పంచ్ మాడ్గుల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దళితవాడలో ఎమ్మెల్యే పర్యటన

తిమ్మాపూర్, జనవరి 4: మండలంలోని నల్లగొండ గ్రామంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వేకువజామునే పర్యటించారు. గ్రామ సందర్శనలో భాగంగా దళిత వాడలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీ, బాలయ్యపల్లి, సాహెబ్‌పల్లిలో దాదాపు మూడు గంటలపాటు వారితో సమయం గడిపిన ఎమ్మెల్యే రసమయి తమ దృష్టికి వచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కారం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

అంత్యపరీక్షపై అవగాహన

మానకొండూర్, జనవరి 4: మానకొండూర్‌లోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం అంత్యపరీక్షపై మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన జరిగింది. ఎంఈవో మధుసూదనాచారి మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మూడోతరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించే ఆర్‌వీఎస్ అంత్యపరీక్ష నిర్వహణ విధి విధానాలను ఆయన వివరించారు.

భవిత కేంద్రం సందర్శన

తిమ్మాపూర్, జనవరి 4: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని సర్వ శిక్ష అభియాన్, సెక్టోరియల్ అధికారి దాసరి శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం భవిత సెంటర్‌లో గల పిల్లల సంఖ్యను తెలుసుకొని రిజిష్టర్‌ను పరిశీలించారు. పిల్లలను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

జూలపల్లి, జనవరి 4: మండలంలోని వడ్క్యాపూర్ గ్రామానికి చెందిన అబ్బోజు శంకరయ్య(30) అనే యువకుడి అదృశంపై గురువారం కేసు నమోదయ్యింది. శంకరయ్యకు వివాహం అయిన కొంతకాలంగా మానసికస్థితి సరిగా లేక నవంబర్ 11 నుంచి కనిపించకుండా పోయి తిరిగి 40 రోజులకు ఇంటికి వచ్చాడు. మళ్లీ డిసెంబర్ 10న రాత్రి నుంచి శంకరయ్య కనిపించడం యువకుడి తండ్రి మొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


శంకరయ్య (ఫైల్)

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గురువారం ఇద్దరు మృతి చెందారు. వేములవాడ మండలం చక్కపల్లిలో ఆటో బోల్తాపడి వృద్ధుడు, చొప్పదండి మండలం కొలిమి కుంటలో వృద్ధురాలు మృతిచెందారు.

వేములవాడ రూరల్, జనవరి 4: మండలంలోని నూకలమర్రి గ్రామం వద్ద ఆటో బోల్తా పడి వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. వేములవాడ మండలంలోని చక్కపల్లి గ్రామానికి చెందిన చొప్పరి గంగయ్య (70) గురువారం ఉదయం అతని తమ్ముడి కుమారడైన చొప్పరి లక్ష్మిరాజంకు ఆటో కొనుగోలు చేయడానికి కొడిమ్యాల మండలం పూడూరుకు వెళ్లాడు. కొనుగోలు చేసిన ఆటోలోనే తిరిగి స్వగ్రామం చేరుకునే క్రమంలో నూకలమర్రి గ్రామం వద్ద ఆటో బోల్తా పడి తీవ్రగాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం 108లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య కొడుకు ఉన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న చొప్పరి లక్ష్మిరాజం, నాచుపల్లి గ్రామానికి చెందిన నారాయణ, పూడూరుకు చెందిన బామండ్ల నర్సయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు.


గంగయ్య (ఫైల్)


మల్లవ్వ మృతదేహం


బోల్తాపడిన ఆటో

కొలిమికుంటలో వృద్ధురాలు

చొప్పదండి, జనవరి 4: మండలంలోని కొలిమికుంట గ్రామానికి చెందిన తాటికొండ మల్లవ్వ(75) గురువారం సాయంత్రం గ్రామంలో రోడ్డు దాటుతుండగా, ఏపీ15 టీవీ 0324 నెంబర్‌గల ప్యాసింజర్ ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో మల్లవ్వ అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ చంద్రశేఖర్ సందర్శించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేర స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ

సుల్తానాబాద్, జనవరి 4: బాలికపై అత్యాచారం జరిగిన కేసుకు సంబంధించి గురువారం పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ నేరం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏసీపీ ఆధ్వర్యంలో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. సేకరించిన సమాచారం మేరకు ఏసీపీతోపాటు సీఐ రాములు, ఎస్‌ఐ దేవేందర్‌లు గురువారం సాయంత్రం అత్యాచారం జరిగిన కనుకుల గుట్టల సమీపంలోకి వెళ్లారు. నేరస్థలాన్ని పరిశీలించారు గురువారం రాత్రి వరకూ ఏసీపీ సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ, ఎస్‌ఐలతో ఈ కేసు పురోగతిని సమీక్షించారు.

మాజీ ఏఎస్‌ఐ మోహన్‌రెడ్డిపై మరో కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 4: మాజీ ఏఎస్‌ఐ మోహన్‌రెడ్డిపై అవినీతినిరోధక చట్టం కింద గురువారం మరో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు అవినీతినిరోధకశాఖ(ఏసీబీ) కరీంనగర్ రీజియన్ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఏసీబీ డీఎస్పీ తెలిపిన వివరాల్లోకి ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య 2013 సంవత్సరంలో ఏఎస్‌ఐ మోహన్‌రెడ్డి వద్ద 12 లక్షలు అప్పుగా తీసుకుని సెక్యూరిటీగా కోతిరాంపూర్‌లోని అతని భవనాన్ని జీపీఏ అండ్ సేల్‌డీడ్ చేశాడు. ఈ సేల్‌డీడ్ ఆధారంగా మోహన్‌రెడ్డి తన బినామీ ఇట్టెడి సంగీత పేరిట ఆ భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించాడు. అప్పుతీసుకున్న గట్టయ్య నెలకు 48 వేల చొప్పున మార్చి 2013 నుంచి 2015 డిసెంబర్ వరకు తీసుకున్న డబ్బులకు వడ్డీ 15 లక్షలు, అసలు 12లక్షల రూపాయలు కలిపి మొత్తం 27 లక్షల రూపాయలు మోహన్‌రెడ్డికి చెల్లించాడు. అప్పుచెల్లించిన తరువాత తన ఇళ్లు తనకు రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా ఇంకా 20 లక్షలు చెల్లించాలని, లేదంటే చంపుతామని మోహన్‌రెడ్డితోపాటు ఆయన బావమరిది ఇట్టిరెడ్డి శ్రీపాల్‌రెడ్డి, బానాల రమణారెడ్డి, మోహన్‌రెడ్డి భార్య లత, కొడుకు అక్షయ్‌రెడ్డి, బినామీలు ఇట్టెడి సంగీత, ఆమె భర్త ఎల్లారెడ్డిలు బెదిరించారు. దీనిపై గట్టయ్య కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా మోహన్‌రెడ్డి తనఅధికారాన్ని దుర్వినియోగం చేసి గట్టయ్య రూ. 40 లక్షల ఆస్తిని కబ్జా చేసేందుకు కుట్ర చేశాడని మోహన్‌రెడ్డితోపాటు అయన అనుచరులు, బినామీలపై కేసు నమోదు చేశారు.

గ్యాంగ్ వార్స్‌కు ఖాకీ కౌంటర్లు

- రెండు గ్యాంగులూ జైల్లోనే...
- హతులూ... హంతకులు 25ఏళ్లలోపు వారే...
- నేర సామ్రాజ్యానికి హెచ్చరికలా కోర్టు తీర్పులు


నీలపు వంశీ ముఠా అరెస్టు చూపుతున్న పోలీసులు (ఫైల్)

కోల్‌సిటీ, జనవరి 4: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగైదేళ్ల పాటు జరిగిన గ్యాంగ్ వార్‌లు, హత్యలకు వరుసగా కోర్టు ఇస్తున్న శిక్షలు నేర సామ్రాజ్యానికి హెచ్చరికగా ఉన్నాయి. హత్యలు, హత్యాయత్నాలు, కిడ్నాప్‌లతో కలకలం సృష్టించిన నీలపు వంశీ, దాసరి చందు వర్గాలకు యావజ్జీవ శిక్షలు పడ్డాయి. గోదావరిఖని ఐబీ కాలనీలోని క్లీనిక్‌లో జరిగిన ప్రశాంత్ అలియాస్ సన్ని హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ దాసరి చందుతో పాటు మరో ముగ్గురు రౌడీషీటర్లు సలిగంటి శ్రీకాంత్(24), నాయిని దినేష్(23), ఎండీ అవేజ్(22)లకు గురువారం కరీంనగర్ కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. 2014నవంబర్ 11న సన్నిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఈ నలుగురు హత్య చేశారు. నీలపు వంశీ, దాసరి చందు రెండు వర్గాలుగా జులాయిలను, నేరస్థులను పోగు చేసి గొడవలకు దిగిన క్రమంలో ఈ హత్య జరిగింది. చిన్నపాటి డబ్బుల విషయం సాకుగా చూపినా ఈ రెండు వర్గాల మధ్య గ్యాంగ్‌వారే కారణంగా తెలుస్తుంది. అనంతరం దాసరి చందు, నీలపు వంశీ వర్గాల మధ్య గొడవలు జరిగాయి. కావురి హర్షిత్‌పై లక్ష్మీనగర్‌లో జరిగిన హత్యాయత్నం ఘటనను పోలీస్ వర్గాలు సీరియస్‌గా తీసుకున్నాయి. దాసరి చందును పట్టుకునే క్రమంలో పోలీసులు కాల్పులు కూడా జరిపారు. ఈ కేసులో అతన్ని అరెస్టు చేసి జైలుకు పంపారు. అప్పటి నుంచి చందు జైల్లోనే ఉన్నాడు. కాగా నీలపు వంశీ అలియాస్ క్యాట్ వంశీ ముఠా కరీంనగర్, గోదావరిఖనిలో జరిగిన మూడు హత్యలకు పాల్పడింది. మొదట కట్టెకోల సుధీర్ సారధ్యంలో కరీంనగర్‌లో రాంచందర్, అతని కొడుకును దారుణంగా హత్య చేశారు. 18ఏళ్లు కూడా నిండని కట్టెకోల సుధీర్ తన స్నేహితులను పోగు చేసి బ్యాచ్‌గా తయారు చేశాడు. అంతర్గత విభేదాలతో ఇదే బ్యాచ్‌కు చెందిన పిడుగు సతీష్‌ను 2010 అక్టోబర్ 6న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో సుధీర్‌తో పాటు నీలపు వంశీ, నీలపు రవిబాబు, కండె నరేందర్, ధనాల శేఖర్, టీకే శ్రీనివాస్, దాసరి ప్రేమ్‌లు నిందితులుగా ఉన్నారు. ఈ హత్య కేసు తరువాత కట్టెకోల సుధీర్ కరీంనగర్ కేంద్రంగా సెటిల్‌మెంట్లకు పాల్పడ్డాడు. గోదావరిఖనిలో పలువురిని బెదిరించడం, పోలీసులను చంపుతామని బెదిరించడం వంటి ఘటనల న డుమ 2014లో సుధీర్ రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. సుధీర్ మరణం తరువాత నీలపు వంశీ, దాసరి చందు వర్గాలుగా గొడవలు పడ్డారు. ఒకరిని చంపుతారని ఒకరు ముందస్తుగా దాడులకు దిగారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద మరో యు వకుడు సన్ని హత్య జరిగింది. దీంతో పోలీ సులు ఈ ముఠాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పి డుగు సతీష్ హత్య కేసులో సాక్షులకు రక్షణ కల్పించి రుజువు చేయించారు. దీంతో నీలపు వం శీతో పాటు నీలపు రవిబాబు, ధనాల శేఖర్, దాసరి ప్రేమ్‌లకు 2015లో యావజ్జీవ శిక్ష ప డింది. పరారీలో ఉన్న టీకే శ్రీనివాస్ పోలీసులకు లొంగిపోయాడు. అతనిపై కూడా నేరం రుజువై యావజ్జీవ శిక్ష పడింది. నీలపు వంశీ అనుచరుడు హర్షిత్ అనే యువకుడిపై లక్ష్మీనగర్‌లో జరిగి హత్యాయత్నం ఘటనతో చందును అరెస్టు చేశారు. సన్ని హత్య కేసులో చందు వర్గానికి చెందిన దినేష్, హబీబ్, సలిగంటి శ్రీ కాంత్‌లకు యావజ్జీవ శిక్ష పడింది. హంతకులు, హతులు అందరూ 25ఏళ్లలోపు వారే. వరుసగా హత్య కేసుల్లో పడుతున్న యావజ్జీవశిక్షలు రామగుండం ప్రాంత నేర సామ్రాజ్యానికి హెచ్చరికలుగా మారాయి.

హత్యకేసులో నలుగురు నిందితులకు జీవితఖైదీ

కరీంనగర్ లీగల్, జనవరి 4: పాత కక్షలతో ఓ యువకుడిని కత్తులతో పొడిచి హత్యచేసిన నలుగురు నిందితులకు జీవిత ఖైదీ విధిస్తూ కరీంనగర్ స్పెషల్ ఎస్సీ, ఎస్టీ అత్యచార నిరోధక కోర్టు, జిల్లా ఐదో అదనపు సెషన్స్ న్యాయమూర్తి నాగరాజు తీర్పు చెప్పారు. గోదావరిఖని పట్టణానికి చెందిన దాసరి చందు, లీలపు వంశీ స్నేహితులు. ఇరువురి మధ్య తరచు గొడవలు జరగడంతో వీరిపై పోలీసు కేసులు నమోదయ్యాయి. చందు జైలులో ఉండగా వంశీ తన మిత్రుడు బోయిని ప్రశాంత్‌తో కలిసి చందు మిత్రుడైన సాయిని దినేష్ కుమార్‌ను కొట్టడంతో వారిపై కేసు నమోదయింది. జైలు నుంచి యటకు వచ్చిన చందు విషయం తెలుసుకొని తన మిత్రుడు శ్రీకాంత్, దినేష్ కుమార్, అవిజ్‌తో కలిసి ప్రశాంత్‌పై కత్తులతో దాడి చేశాడు. దీంతో ప్రశాంత్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ప్రశాంత్ తండ్రి గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ శ్రీధర్ కేసు నమోదు చేశారు. నిందితులపై కేసు దర్యాప్తు చేసి డీఎస్పీ మల్లారెడ్డి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి నాగరాజు గురువారం నిందితులు దాసరి చందు(23), సలిగంటి శ్రీకాంత్(20), సాయిని దినేష్ కుమార్(23), మహ్మద్ అవిజ్ (20)లకు జీవితఖైదీతోపాటు ఒక్కొక్కరికి రూ. 1,500 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

సంక్షిప్తం

వివాహితపై అత్యాచారం

- కేసు నమోదు

జగిత్యాల రూరల్, జనవరి 4 : జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి అనుబంధ గ్రామమైన బావోజిపల్లె గ్రామానికి చెందిన ఓ వివాహితపై మంగళవారం మేకల ప్రసాద్ అనే వ్యక్తి అత్యాచారం చేసినట్లు రూరల్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం బావోజిపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత తన స్నేహితురాలి ఇంట్లో బీడీలు చేసుకుని మంగవారం రాత్రి 10 గంటల సమయంలో తన ఇంటికి బయలుదేరింది. ఇది గమనించిన అదే గ్రామానికి చెందిన మేకల ప్రసాద్ వివాహితను బలవంతంగా లోబర్చుకుని గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఓ ఇంటిలో అత్యాచారం జరిపినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రసాద్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

56 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా

కరీంనగర్ క్రైం, జనవరి 4: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన 56 మంది మందుబాబులకు జైలు శిక్ష, జరిమానాలు విధిస్తూ జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పును వెలువరించారు. ఇందులో 21 మందికి జైలు శిక్ష, జరిమానా విధించగా, మరో 35 మందికి జరిమానా విధించారు. తీగలగుట్టపల్లికి చెందిన జి.బుచ్చయ్య చారి, కరీంనగర్‌కు చెందిన నునావత్ తిరుపతికి ఆరు రోజుల చొప్పున జైలుశిక్ష విధించారు. మానకొండూర్ మండలం అన్నారంకు చెందిన రామగిరి సంతోష్‌కు మూడు రోజులు, కిసాన్‌నగర్‌కు చెందిన గడప కొమురయ్య, అంబేద్కర్‌నగర్‌కు చెందిన మోరె రాకేష్, ఆదిలాబాద్ రాంపూర్‌కు చెందిన కుందారపు రాజమౌళికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా విధించారు. తిమ్మాపూర్‌కు చెందిన బొర్ర శ్రీనివాస్‌కు ఒక రోజు, భగత్‌నగర్‌కు చెందిన పుట్ట శ్రీనివాస్, మారకొండూర్‌కు చెందిన వేణివంక రాయమల్లు, మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటకు చెందిన కండ్లె తిరుపతిలకు ఆరు రోజులు, రామడుగు మండలం తిరుమలాపూర్‌కు చెందిన పాదం వెంకటేష్‌కు 10 రోజులు, గోపాల్‌రావుపేటకు చెందిన మిర్యాల వెంకటేష్, షానగర్‌కు చెందిన కొత్త రాములుకు ఐదు రోజులు, శ్రీరాములపల్లికి చెందిన బీరెడ్డి రాజిరెడ్డికి రెండు రోజులు, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన రామల్ల ప్రేమ్‌కుమార్, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం చీలాపూర్‌కు చెందిన జలిగం కార్తీక్, కరీంనగర్ మండలం ఆసిఫ్‌నగర్‌కు చెందిన మంద రమేష్, ఎలగందులకు చెందిన కంతి అనిల్, ఆదర్శనగర్‌కు చెందిన గుర్రపు సురేందర్, కొండాపూర్‌కు చెందిన గూడెపు వెంకటేష్, మంచిర్యాల జిల్లా రాళ్ళపేటకు చెందిన ఎస్‌కె కమ్రొద్దీన్‌లకు ఆరు రోజుల జైలు శిక్ష, జరిమానా విధించారు. మొత్తం 56 మందికి 62,200 రూపాయల జరిమానాను విధించారు.


బోటులను పరిశీలిస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

బోటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్‌విప్ 'కొప్పుల'

వెల్గటూర్, జనవరి 4: మండలంలోని చారిత్రక ప్రదేశం కోటిలింగాలలో ఈనెల 6న బోటింగ్ ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గురువారం ఎంపీపీ శ్రీనివాస్‌రావుతో కలిసి బోటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు తగు సూచనలు చేశారు. 6న శనివారం సాయంత్రం వరకు బోటింగ్ నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్థులు సహకరిస్తే కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నారాయణరావు, నాయకులు యాగండ్ల తిరుపతి, శంకరయ్య, పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం, లక్కాకుల తిరుపతి, కోడి గంగయ్య, సింహాచలం జగన్, ఎర్రోల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై మంత్రి సీరియస్

» నియంత్రణపై పోలీసులకు ఆదేశాలు... పురపాలక, మైనింగ్ శాఖ మంత్రి కేటీఆర్

సిరిసిల్ల జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మానేరువాగు నుంచి అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులను పురపాలక, ఐటీ, మైనింగ్ శాఖ మంత్రి కే తారకరామారావు ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు.ప్రారంభోత్సవ సందర్భంలో పాత్రికేయులను స్టేషన్‌లోకి అనుమతించలేదు. స్టేషన్‌లో జిల్లా ఎస్పీ విశ్వజిత్ కాంపాటి, ఆదనపు ఎస్పీ రవీందర్, బెటాలియన్ కమాండెంట్ సురేష్, సిరిసిల్ల డీఎస్పీ వెంకటరమణ, వేములవాడ డీఎస్పీ అవధానుల చంద్రశేఖర్, ఎస్బీ డీఎస్పీ నరహరి ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల, వేములవాడ, చందుర్తి సీఐలు, ఎస్‌ఐలతో జిల్లా శాంతిభద్రతలపై చర్చించారు. ఈసందర్భంలోనే పోలీసులకు జిల్లాలో మానేరు వాగు నుంచి అక్రమంగా తరలిపోతున్న ఇసుక వ్యవహారాలపై ఆంధ్రజ్యోతిలో వస్తున్న కథనాలపై మంత్రి సీరియస్‌గా స్పందించినట్లు తెలిసింది. ఇసుక అక్రమ రవాణాలో ఎవరిని ఉపేక్షించవద్దని కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. ఏపార్టీ వారైనా అక్రమ రవాణా చేస్తే కేసులు పెట్టాలనిమంత్రి ఆదేశించారు. మరోవైపు ఇసుక రవాణాపై ఎస్బీ, విజిలెన్స్, ఏసీబీ ఇంటలిజెన్స్ సంబంధించిన అధికారులు నుంచి వివరాలు సేకరించారు.

● ఇసుక రీచ్‌ల పరిశీలనకు మంత్రి వచ్చాడా...

జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి మంత్రి కేటీఆర్ ఆకస్మికంగా రావడంలో పలురకాలుగా చర్చలు జరిగాయి. సిరిసిల్ల మానేరు వాగులో ఇసుక రీచ్‌ల వద్ద జరుగుతున్న దోపిడిపై పరిశీలనకే మంత్రి వస్తున్నాడని అధికారులు పోలీస్ యంత్రాంగం కొంత టెన్షన్ పడింది. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పరిశీలించగానే నేరుగా ఇసుక రీచ్‌ల వద్దకు వెళ్తారంటూ టీఆర్ఎస్ అధికార పార్టీ నేతలే ముచ్చటించుకున్నారు. మంత్రి అభివృద్ధి పనులు పరిశీలించి వెళ్లిపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


ఎస్పీతో చర్చిస్తున్న మంత్రి కేటీఆర్

మోడల్ ఠాణా నిర్మాణంపై భూ వివాదం

» డీజీపీ, రామగుండం సీపీ, సింగరేణీ సీఎండీకి నోటీసులు జారీ



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్

కోల్‌సిటీ, జనవరి 4:గోదావరిఖని వన్‌టౌన్ ప్రాంగణంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.4.5కోట్లతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మోడల్‌పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన భూవివాదం ఏర్పడింది. ఈ పోలీస్‌స్టేషన్ నిర్మిస్తున్న స్థలం తమదేనని జనగామకు చెందిన రుద్రభట్ల అశోక్‌రావు అనే వ్యక్తి న్యాయవాది పీవీ నాగమణి ద్వారా హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. జనగామ శివారు సర్వే నెం.686/ఏ, 687లో 10.28ఎకరాలు భూమి తనదేనని, దీనికి హద్దులు నిర్ణయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూశుద్ధీకరణ కార్యక్రమంలో హద్దులు ఏర్పాటు చేయాలని, అప్పటి వరకు పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలంటూ పిటీషన్‌లో పేర్కొన్నారు. దీనిపై గురువారం న్యాయమూర్తి ఎంఎస్ రాంచందర్‌రావు బెంచ్ విచారణ జరిపినట్టు న్యాయవాది పీవీ నాగమణి పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సీఎండీ, రామగుండం పోలీస్ కమిషనర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, ఆర్‌డీఓ, రామగుండం తహసిల్దార్, సింగరేణి సీఎండీ, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వోలకు నోటీసులు జారీచేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 18వ తేదికి వాయిదా వేశారు. ఈ సర్వే నెంబర్లకు సంబంధించి చాలాకాలంగా సింగరేణి తనకు మధ్య భూవివాదం ఉందని, తన భూమికి హద్దులు నిర్ణయించాలి ఉందని పిటీషనర్ అశోక్‌రావు 'ఆంధ్రజ్యోతి'తో పేర్కొన్నాడు.

సహజ వనరుల దోపిడీపై ఉద్యమం

» ఉమ్మడి జిల్లాగానే పోరాటం » కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో తీర్మానం

కరీంనగర్ అర్బన్, జనవరి 4: ఉమ్మడి జిల్లాలో సహజ వనరులు దోపిడీపై ప్రజలు, రైతులతో ఉద్యమం చేపట్టాలని, సాగునీటి ప్రాజెక్టులు, భూనిర్వాసితుల సమస్యలపై ఉమ్మడి జిల్లాగా ఉద్యమం చేపట్టాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తీర్మానం చేసింది. జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అధ్యక్షతన ఇందిరాగార్డెన్‌లో జరిగింది. ఈసమా వేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇటీవల ముఖ్యమంత్రి పర్యటన తరువాత చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలతో పాటు సహజ వనరులు దోపడి ముఖ్యంగా ఇసుక అక్రమ దందా తదితర అంశాలపై చర్చించారు. ఆంధ్రజ్యోతిలో ఇసుక అక్రమదందాపై వస్తున్న వరుసకథనాలపై సమావేశంలో చర్చించారు. జిల్లాలోని నీటి వనరులను ప్రాజెక్టులు, కాలువలు, పైపులైన్ల ద్వారా జిల్లా ఆయకట్టుకు నీటిని అందజేయడానికి ఇతర జిల్లాల కంటే ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అవసరాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేయాలని పార్టీ కార్యాచరణ రూపొందించారు. జిల్లాలో ఇసుక మాఫియా, సహజ వనరుల దోపిడీపై కార్యచరణ, కొడిమ్యాల మండలం పోతారం చెరువు, ధర్మారం మండలం నంది మేడారం చెరువు విషయంలో స్థానికంగా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆందోళన, నేదునూరు పవర్‌ప్లాంట్, ముత్యంపేట షుగర్ ప్యాక్టరీ, రుక్మాపూర్ లెదర్ పార్కు, వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, కాళేశ్వరం తదితర ప్రధాన దేవాలయాలకు, సిరిసిల్ల టెక్స్‌టైల్ పరిశ్రమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల వైఫల్యంపై ఎండగట్టాలని తీర్మానం చేశారు. ఈ కార్యచరణపై పార్టీ చేపట్టవలసిన కార్యక్రమాలు, బూత్ స్థాయిలలో సోషల్ మీడియా కమిటీనిర్మాణం, బూత్‌లెవల్ ఏజెంట్‌ను నియమించడం ఈసందర్భంగా చర్చించి కార్యచరణ రూపొందించి సమావేశంలో తీర్మానం చేశారు.ఈసమావేశంలో జిల్లా ఇన్‌చార్జిలు నర్సింహరెడ్డి,మహేశ్‌కుమార్ గౌడ్, గడుగు గంగాధర్, సీఎల్పీ ఉపనేత టిజీవన్‌రెడ్డి, మాజీమంత్రి డి శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, సుద్దాల దేవయ్య, అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బొ మ్మ వెంకటేశ్వర్లు, విజయ రమణారావు, నేరెళ్ళ శారద, మాజీ మేయర్ డిశంకర్, నాయకులు రేగుపాటి రమ్యారావు, చల్మెడ లక్ష్మినరసింహారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్యాట రమేశ్, తు మ్మేటిసమ్మిరెడ్డి, బడికెల రాజలింగం, కవ్వంపల్లి సత్యనారాయణ, కర్రరాజశేఖర్ మం డల, పట్టణ నగర నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డి శ్రీధర్‌బాబు

పార్టీ పటిష్ఠానికి కృషి చేస్తాం.. - సిరిసిల్ల నియోజకవర్గ నేతలు

కరీంనగర్ అర్బన్: రాహుల్‌గాంధీ నాయకత్వంలో సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేస్తామని సిరిసిల్ల నియోజకవర్గ ముఖ్యనేతలన్నారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకరవ్గ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అధ్యక్షతన కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీపొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. సమావేశంలో నాయకులు కెకె మహేందర్‌రెడ్డి, సంగీతం శ్రీనివాస్, నాగుల స త్యనారాయణ గౌడ్, వైద్యశివప్రసాద్, డి నర్సయ్య, ఎగదండి స్వామి, బుర్ర రాములు గౌడ్, కటకం శ్రీధర్, మిర్యాల్‌కార్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పోలీసు విధులను ఆటంకపరిచిన కేసులో ఇద్దరికి జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, జనవరి 4: కరీంనగర్‌లో ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులను ఆటంకపరిచిన కేసులో ఇద్దరికి ఆరునెలల జైలు శిక్ష విధిస్తూ కరీంనగర్ స్పెషల్ ఎక్సైజ్‌కోర్టు మెజిస్ట్రేట్ శ్రీనివాస్ తీర్పును వెలువరించినట్లు కరీంనగర్ ఒకటవ ఠాణా సీఐ శ్రీనివాసరావు తెలిపారు. 2015 జనవరి 2న కరీంనగర్‌లోని బద్ధం ఎల్లారెడ్డి విగ్రహం వద్ద విధులు నిర్వహిస్తున్న కరీంనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ మెంగాని అనిల్ కుమార్‌ను కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామానికి చెందిన కారెడ్ల సంతోష్‌రెడ్డి, కాశిపాక శాంతికుమార్‌లు విధులను ఆటంకపరిచి వాగ్వివాదానికి దిగారు. దీంతో కానిస్టేబుల్ కరీంనగర్ ఒకటవఠాణాలో ఫిర్యాదు చేయగా ఇద్దరిపై కే సు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు అనంతరం చార్జిషీట్ దాఖలు చేశారు. మెజిస్ట్రేట్ శ్రీనివాస్ గురువారం నిందితులైన ఇద్దరికి ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు.

సంక్షిప్తం...

లక్ష రూపాయల విలువైన గుట్కా పట్టివేత

కరీంనగర్ క్రైం, జనవరి 4 : కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు గురువారం లక్ష రూపాయల విలువైన గుట్కాను పట్టుకున్నారు. కరీంనగర్ వీక్లి మార్కెట్‌లోని ఒక ఫుట్‌వేర్ షాపునకు సంబంధించిన గోదాంలో గుట్కా ఉందనే సమాచారంతో కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా దాదాపు లక్ష రూపాయల విలువైన గుట్కా పట్టుబడింది. గోదాం యజమానితో పాటు గుట్కాను భద్రపరిచిన గన్ను అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. పట్టుబడిన గుట్కాను సీజ్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మోపెడ్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ - వ్యక్తికి తీవ్ర గాయాలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కిషన్

సిరిసిల్ల క్రైం, జనవరి 4: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక లారీల బెడద తప్పడంలేదు. మంత్రి కె. తారకరామారావు పర్యటించిన రోజుననే ఇసుకలారీ ఓ మోపెడ్‌కు ఢీకొట్టడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఇసుక లారీలు అతివేగంగా వెలుతున్నాయని విస్తృతంగా ప్రచారంలో ఉంది. గతంలోనూ పలు ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలో కొందరు ప్రాణాలు కోల్పోయారు. సిరిసిల్ల పట్టణంలో గురువారం ఉదయం కొత్తపెట్రోల్ బంకు వద్ద మోపెడ్‌ను ఇసుకలారీ ఢికోట్టింది. ఈ ప్రమాదంలో మోపెడ్‌పై వెలుతున్న ఎల్లారెడ్డిపేట మండలంలో గుండారానికి చెందిన కిషన్(50) అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కిషన్‌ను వెంటనే చికిత్స కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటనతో ఇసుకలారీల విచ్చలవిడిగా తిరుగుతున్నాయనడానికి నిదర్శనంగా నిలుస్తుంది.

ఎంపీపీని కులం పేరుతో దూషించిన ఇద్దరిపై కేసు నమోదు

చిగురుమామిడి, జనవరి 4: మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన పత్తెం రాజయ్య , పత్తెం రమేష్‌లు ఎంపీపీ తాడూరి కిష్టయ్యను కులం పేరుతో దూషించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి. సత్యనారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల సుందరగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం ముందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా కానిస్టేబుల్‌పై జరిగినసంఘటనపై ప్రెస్‌మీట్ పెట్టిన తనను ఉద్దేశ పూర్వకంగానే కులం పేరుతో దూషించారని ఎంపీపీ కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీత్యాగరాజస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

» ఆలయ ఈవో దూస రాజేశ్వర్

వేములవాడ, జనవరి 4: శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి దూస రాజేశ్వర్ వెల్లడించారు. శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాల 65వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో గురువారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమైన ఈవో దూస రాజేశ్వర్ మాట్లాడుతూ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో గత 65 సంవత్సరాలుగా శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ శనివారం నుండి 10వ తేదీ బుధవారం వరకు శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. సుప్రసిద్ధ కళాకారులచే శాస్త్రీయ, భక్తి, సంగీత, నృత్య, హరికథ, నాటక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య, ఈఈ రాజయ్య, ఏఈవో సిహెచ్.దేవేందర్, డీఈ రఘునందన్, సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు, ఉత్సవాల ఇన్‌చార్జి కె.రామయ్యశర్మ, పరిశీలకుడు గుండి నర్సింహమూర్తి, పీచర రంగారావు, ఏఈ శేఖర్, గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఆలయ ఈవో దూస రాజేశ్వర్

అలిశెట్టి పురస్కారానికి 'బూర్ల' ఎంపిక

కరీంనగర్ కల్చరల్, జనవరి 4: తెలంగాణ రచయితల వేదిక జిల్లాశాఖ అభ్యుదయ సాహిత్యంలో కృషి చేస్తున్న వారికి ఇచ్చే విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ స్మారక సాహిత్య పురస్కారానికి ఈ సంవత్సరం తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, రచయిత బూర్ల వెంకటేశ్వర్లు ఎంపికైనట్లు అధ్యక్షుడు కూకట్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బూర్ల ఇప్పటివరకు వాకిలి, రంగుల విల్లు, పెద్ద కచ్చురం, బాయిగిర్కమీద ఊరవిచ్చుక, రెండు పక్షులు-ఒక జీవితం, కవితా సంపుటలను వెలువరించి సాహిత్యలోకంలో ఓ గుర్తింపు పొందారు. కవితా రచనల పోటీల్లో బహుమతులను, సాహిత్య పురస్కారాలను అందుకున్నారు. తెరవే జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా అలిశెట్టి వర్ధంతి, జయంతి రోజు 12న కరీంనగర్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారం కింద 5 వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపిక, శాలువా అందజేస్తామని తిరుపతి పేర్కొన్నారు. పురస్కారానికి ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు శాశ్వత పురస్కార ప్రదాతగా వ్యవహరిస్తున్నారు. 2013లో ప్రారంభించిన ఈ పురస్కారాన్ని గతంలో అన్నవరం దేవేందర్, కందుకూరి లింగయ్య, దామెర రాములు, అనిశెట్టి రజిత, తౌటు నాగభూషణంకు అందజేశారు. ఈ పురస్కారానికి బూర్ల వెంకటేశ్వర్లు ఎంపిక కావడం పట్ల పలువురు సాహితీవేత్తలు, కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.



వెంకటేశ్వర్లు

కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అథ్లెటిక్స్‌కు విశేష స్పందన

» హాజరైన 300 మంది క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 4: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 300 మంది బాల, బాలికలు హాజరైయ్యారు. ఉదయం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి, జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. అండర్-10, 12, 14 వయస్సు విభాగాలలో బాల, బాలికలకు స్ప్రింట్స్, లాంగ్ డిస్టెన్ రన్స్, త్రోస్, జంప్స్ అంశాల్లో పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన 25 మంది బాల, బాలికలను 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 4వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేశారు. పోటీల నిర్వహణను జిల్లా అథ్లెటిక్స్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎం తిరుపతిరావు, ఎన్ మహిపాల్‌లు పర్యవేక్షించగా పోటీల్లో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు కడారి రవి, హన్మంతు, బి రాజగోపాలాచారి, చంద్రశేఖర్, నిరంజన్, వై ప్రేమ్‌రెడ్డి, సు రేశ్, ఖాజీబీ, తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో బాలురు

చర్మకారుల అభివృద్ధికి సహకరించాలి

సుభాష్‌నగర్, జనవరి 4: చర్మకారుల అభివృద్ధికి ఎమ్మెల్యేలు సహకరించాలని లెదర్‌పార్కు సాధన, చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొత్తూరి రమేశ్ ఒక ప్రకటనలో కోరారు. చర్మకారుల స్థితిగతుల గురించి తెలియజేస్తూ కేంద్ర,రాష్ట్ర లెదర్ ప్రాసెసింగ్ కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. దీనికి స్పందించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణ గ్రాంటుగా రూ. 150 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. వీటిలో చర్మకారుల వృత్తిలో ఉన్న వయోవృద్ధుల పింఛన్ కోసం రూ. 4కోట్లు, మినీ లెదర్ పార్కుల అభివృద్ధితో పాటు ఇతర విభాగాలకు గాను ఈ నిధులు కేటాయించాలని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలు తమ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి ఛాతి వైద్యుల రాష్ట్రస్థాయి సదస్సు

సుభాష్‌నగర్, జనవరి 4: కరీంనగర్ చెస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో 5 నుంచి 7 వరకు చెస్ట్ వైద్యుల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో నిర్వాహక కమిటీ సభ్యులతో కలిసి సదస్సు వివరాలను తెలిపారు. 5న ప్రతిమ, చల్మెడ వైద్య కళాశాలల్లో పీజీ విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహిస్తారని తెలిపారు. వర్క్‌షాపులో చెస్ట్ సంబంధిత వ్యాధులకు అధునాతన చికిత్సా విధానంపై ప్రాక్టికల్స్ నిర్వహిస్తారని తెలిపారు. 6న సాయంత్రం 4:30 గంటలకు బైపాస్‌రోడ్‌లోగల వికన్వెన్షన్‌లో సదస్సు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సదస్సులో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బి కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఆయనతోపాటు హైదరాబాద్‌లోని ప్రభుత్వ జనరల్, చెస్ట్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్స్ డాక్టర్ జి తిప్పన్న, డాక్టర్ ఓఎ శర్మ పాల్గొంటారని పేర్కొన్నారు. ఆర్ విజయ్‌కుమార్, డాక్టర్ నాగార్జున, డాక్టర్ పరంజ్యోతి, డాక్టర్ హెచ్‌బీ చంద్రశేఖర్(బెంగుళూరు), డాక్టర్ విజయభాస్కర్‌నోరి, డాక్టర్ పట్టాభిరామన్(కోయంబత్తూర్), డాక్టర్ దీపక్ తల్వార్(న్యూఢిల్లీ), డాక్టర్ ఆఫ్షాఖ్ హస్సన్, డాక్టర్ రాజధర్(కోల్‌కత్త) మొదటిరోజు పాల్గొని ఆధునాతన వైద్యంపై ప్రసంగిస్తారని తెలిపారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ బి సుమన్‌కుమార్, డాక్టర్ రవీందర్‌రావు, డాక్టర్ సీఎన్ ప్రసాద్, డాక్టర్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

కావేరి సీడ్ ప్లాంట్‌పై ఐటీ అధికారుల దాడులు

హుజూరాబాద్, జనవరి 4: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ శివారులోని కావేరి సీడ్ ప్లాంట్‌పై ఐటీ అధికారులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. ప్లాంట్‌కు సంబంధించిన లావాదేవీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యం, పత్తికి సంబంధించిన రికార్డులను పెద్దఎత్తున పరిశీలించారు. విషయం తెలుసుకున్న మీడియా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా సిబ్బంది అడ్డుకున్నారు. ఫోటోలను కూడా తీయడానికి ప్రయత్నించగా ఓ అధికారి నిరాకరించి లోపలికి వెళ్లాడు. సుమారు 2గంటల పాటు ఐటీ సోదాలు నిర్వహించారు. ఈ విషయం పై ఐటీ అధికారులను విలేకరుల ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా గోదాంలోకి వెళ్లిపోయారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. బఠాణీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.






సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్







బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్: 1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి: 4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





మొగి పురుగుతో చనిపోయి మొండెంలా మిగిలిన తాళ్లు

తాటి చెట్లను తొలిచేస్తున్న మొగిపురుగు..

» మోడువారుతున్న తాళ్లు » ఇబ్బందుల్లో గీత కార్మికులు

సైదాపూర్, జనవరి 4: తాటిచెట్లు మోడువారుతున్నాయి. మొగి పురుగు చెట్లను తొలి చేస్తోంది. చెట్లు చనిపోతున్నాయి. దీంతో పని దొరకడం లేదని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంద రు గీత కార్మికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు.



● తాళ్ల రకాలు.. కల్లు పారే విధానం

తాళ్లల్లో పోద్దాళ్లు, పరుపు తాళ్లు అనే రెండు రకాలు ఉంటాయి. పోద్దాళ్లు డిసెంబర్ చివరి వారం నుంచి మార్చి చివరి వరకు 3 నెలలు పారుతాయి. తరువాత పరుపుతాళ్లు మూడు నెలలు పారుతాయి. అనంతరం పరుపుతాళ్లలో కొన్ని గొలలు పండుతాళ్లుగా పారుతాయి. అనంతరం అదే పండు కట్టెగా కల్లు పారుతుంది. ఇలా దాదాపు తొమ్మిది నెలల పాటు గీత కార్మికులకు ఉపాధి లభిస్తుంది. తాళ్లు తక్కువగా ఉండడంతో మిగతా మూడు నెలలు చాలా తక్కువ మందికి పండు కట్టె కల్లు పారుతుంది అంటున్నారు.

● మూడు నెలలు ఖాళీగా...

తాళ్లు మొగి పురుగుతో చచ్చిపోతుండడంతో ఉపాధి కరువై మూడు నెలలు కూలీకి వెళ్లాల్సి వస్తుందని గీత కార్మికులు చెబుతున్నారు. మండలంలో దాదాపు 653 వరకు గీత కార్మిక కుటుంబాలున్నాయి. దాదాపు 680వరకు గీత కార్మికులుగా పని చేస్తున్నారు. తాళ్లు తక్కువగా ఉండడంతో చేతి నిండా పని దొరకడం లేదని చెబుతున్నారు. ప్రభుత్వం తాటి చెట్లు నాటించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం తాటిచెట్లు నాటించాలి

వీరగోని మొగిలిగౌడ్, గీత కార్మికుడు



తాటి చెట్లకు మొగిపురుగు ఆశించి చెట్లు చచ్చిపోతుండడంతో గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. తాటి చెట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ స్థలాలలో తాటి చెట్లు నాటించాలి. గౌడ కులస్థుల కుల వృత్తిని కాపాడాలి.



సబ్సిడీపై వాహనాలు ఇవ్వాలి

దొనికన వేణుగోపాల్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు, సోమారం



ప్రభుత్వం గీత కార్మికులను గుర్తించి తాళ్లకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనాలు సబ్సిడీపై ఇవ్వాలి. తాళ్లు ఎక్కి అనారోగ్య పాలవుతున్నందున తాళ్లు ఎక్కే యంత్రాలు పంపిణీ చేయాలి. 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి.



ఉపాధి లేక పంక్చర్లు చేస్తున్న వెంకటేశ్‌గౌడ్

ఉపాధి లేక వివిధ పనుల్లో గీత కార్మికులు

సముద్రాల తిరుపతిగౌడ్, గీత కార్మికుడు, సోమారం



తాళ్లు తక్కువగా ఉండడంతో గీత కార్మికులు వివిధ పనులను ఎంచుకుంటున్నారు. ఎక్కువ శాతం తాళ్లు చనిపోతున్నాయి. ప్రభుత్వం గీత కార్మికులకు ఉపాధి కల్పించాలి. తాళ్లు ఎక్కడానికి యంత్రాలు పంపిణీ చేయాలి.



ఇల్లంతకుంట మండలం గాలిపెల్లికి చెందిన వెలిచాల వాసరాచారి వడ్రంగి పని చేసుకునేవాడు.. అనుకోకుండా దెబ్బ తగిలి ఆయన కాలుకు తీవ్ర గాయమైంది.. ఇన్‌ఫెక్షన్ సోకడంతో వైద్యులు కాలును తొలగించారు.. దీంతో మంచానికే పరిమితమయ్యాడు.. పని లేక కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది.. కృత్రిమ కాలు పెట్టిచుకుందామంటే ఆర్థిక పరిస్థితి సహకరించలేదు.. ఫోరంఫర్ బెటర్ ఇల్లంతకుంట (ఎఫ్‌బీఐ) సభ్యులు వాసరాచారి గురించి గ్రామస్థుల ద్వారా తెలుసుకున్నారు. ఆయన వద్దకు వచ్చి ధైర్యం చెప్పారు.. కాలు కొలతలు తీసుకెళ్లి కృత్రిమ కాలు చేయించి ఇచ్చారు.. ఇప్పుడు వాసరాచారి నడవగలుగుతున్నాడు.. ఎప్పటిలాగే వడ్రంగి వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.. ఇలా ఇబ్బందుల్లో ఉన్న ఎంతోమందిని ఎఫ్‌బీఐ సభ్యులు ఆదుకుంటున్నారు..

- ఇల్లంతకుంట

ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు

సామాజిక కార్యక్రమాలతో ముందు కు వెళుతున్న ఎఫ్‌బీఐని మండల స్థాయి ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా 2015లో గుర్తించారు. నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ వారు 2016లో యువసేనా పురస్కార్ అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలిసారిగా ప్రకటించిన అవార్డుల్లో ఫోరం ఫర్ బెటర్ ఇల్లంతకుంటకు ఉత్తమ ఎన్జీవో అవార్డు వచ్చింది.



రైతులకు వ్యవసాయంలో మెళకువలు నేర్పించడానికి వెళుతూ.. (ఫైల్)

సమాజసేవలో మేము సైతం...

» సేవే లక్ష్యంగా ముందడుగు..
ప్రశంసలు అందుకుంటున్న ఎఫ్‌బీఐ సభ్యులు

● ఆదర్శం...



పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న స్పీకర్(ఫైల్)

ఇల్లంతకుట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. కార్యక్రమం అనంతరం వారికి ఒక ఆలోచన వచ్చింది. పుట్టిన ప్రాంతంలో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని నిర్ణయించారు. అందరూ కలిసి ఫోరంఫర్ బెటర్ ఇల్లంతకుంట (ఎఫ్‌బీఐ) అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్పీకర్ మధుసూదనాచారిని పిలిచారు. ఆయన చేతుల మీదుగా వికలాంగులకు కృత్రిమ అవయవాలు, పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఏదో ఒక కార్యక్రమం చేపడుతున్నారు. రైతులను అంకాపూర్ తీసుకపోవడం, యువకులకు ఆటలపోటీలు నిర్వహించారు. పలు సార్లు ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. యువతీయువకులకు సామాజిక అంశాలపై నాలుగు రోజుల పాటు నిష్ణాతులతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొవాలనే లక్ష్యంతో గత నెలలో పదో తరగతి విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ కరీంతోఅవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రజలకు సేవ చేయడం అనందంగా ఉంది....

తూముకుంట రాజేందర్‌రెడ్డి, ఎఫ్‌బీఐ అధ్యక్షుడు



పుట్టిపెరిగి, చదువుకున్న మండలంలోని ప్రజలకు మావంతు సేవచేయడం ఆనందంగా ఉంది. వివిద రంగాల్లో ఉన్నప్పటికి ఏదైనా కార్యక్రమం చేపడితే సభ్యులందరూ హాజరవుతారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా అనేక మంది పేదలకు మందులను అందజేశామనే సంతృప్తి కలిగింది.

ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలకు ప్రాధాన్యం

ఎర్రోజు వేణు మాధవ్, ఎఫ్‌బీఐ ప్రధానకార్యదర్శి



మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికి ఎఫ్‌బీఐ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు ప్రజలకు చేరువ అయ్యేవాటికి ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలో నిరక్ష్యరాస్యత ఎక్కువగా ఉన్నందున దీనిపై సభ్యులం దృష్టిని నిలిపాం. మూడు సంవత్సరాల నుంచి చేస్తున్న కార్యక్రమాల ద్వారా ఎఫ్‌బీఐ సభ్యులకు మంచి గుర్తింపు లభించింది. రాబోయే రోజుల్లో మంచి ప్రణాళికలతో ప్రజలకు చేరువకావడానికి కృషిచేస్తున్నాం.

కొత్త వ్యవసాయ విధానాలు తెలిశాయి..

దొంతుల శంకర్, ఇల్లంతకుంట



ఎఫ్‌బీఐ సంస్థ మండలంలోని రైతులను అంకాపూర్ తీసుకెళ్లింది. నేను ఆ బృందంతో వెళ్లాను. అక్కడ రైతులు అవలంబిస్తున్న నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఇక్కడకు వచ్చిన తర్వాత అవే విధానాలు అవలంబించాను. రసాయనికి ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచడం ద్వారా పెట్టుబడులు తగ్గిపోయాయి.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ... (ఫైల్)

ఎఫ్‌బీఐ ద్వారా ఉపాధి లభించింది

జేరిపోతుల కనకవ్వ, చింతలకుంటపల్లె

ఎఫ్‌బీఐ సంస్థవారు కుట్టుమిషన్ అందించారు. దీంతో బట్టలు కుట్టుకొని జీవిస్తున్నాను. కుట్టడం వచ్చినా మిషన్ కొనేందుకు ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోవడంతో కూలీ పనులకు పోయేదాన్ని. మిషన్ ఇవ్వడం వల్ల గ్రామంలోని పిల్లల, మహిళలు బట్టలు కుట్టుతూ కుటుంబానికి అండగా ఉంటున్నాను.



గ్రామీణ ఇంజనీరు..

» తక్కువ వ్యయంతో కలుపు యంత్రం » వ్యవసాయ పనిముట్ల తయారీలో ముందడుగు
» ప్రతిభ కనబరుస్తున్న చిన్నలింగపూర్ యువకుడు

● సక్సెస్ స్టోరీ



తయారు చేసిన యంత్రంతో కలుపు తీస్తున్న ప్రవీణ్‌కుమార్

తంగళ్లపల్లి, జనవరి 4 : పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపిస్తున్నాడు ఈ గ్రామీణ యువకుడు. డబ్బు, చదువు లేకున్నా తన ప్రతిభతో తక్కువ ఖర్చుతో కలుపు తీసే యంత్రాన్ని తయారు చేసి రైతులకు మేలు చేకుర్చుతూ మన్ననలు పొందుతున్నాడు.

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చిన్నలింగపూర్ గ్రామానికి చెందిన కొడుముంజ ప్రవీణ్‌కుమార్ అనే యువకుడు మోటర్ వైండింగ్ చేస్తూనే కొత్త యంత్రాల అవిష్కరణల కోసం ఆహర్నిషలు కృషి చేస్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రవీణ్ 7వ తరగతి వరకు మాత్రమే చదివి బడి మానేశాడు. మోటర్ వైండింగ్‌లో ఏడాదిపాటు శిక్షణ పొందాడు.

గ్రామంలో వ్యవసాయ విద్యుత్తు మోటర్లు మరమ్మతులు చేస్తుడేవాడు. జిల్లెల్ల గ్రామంలో షాప్ నెలకొల్పి వైండింగ్‌తో పాటు లేత్ మిషన్, వెల్డింగ్ పనులు సైతం మొదలు పెట్టాడు. రైతుల కోసం ఏదైనా చేయాలనే ఆలోచనతో సైకిల్‌తో కలుపు తీసే పరికరం రూపొం దించాడు. మనిషి శ్రమను తగ్గించే విధంగా యంత్రాన్ని తయా రు చేయాలని భావించాడు. ఆ దిశగా అడుగులు వేసి ముందుగా సుజికి ఇంజన్‌తో కలుపుతీసే యంత్రాన్ని తయారు చేశాడు. దానిని పరీక్షించగా ఇంజన్ స్పీడ్ ఎక్కువ ఉండడంతో విజయవంతంగా పని చేయలేక పోయింది. వేగం తక్కువగా ఉన్న ఇంజన్ కావాలని గ్రహించి స్కూటర్ ఇంజన్‌తో కలుపు యంత్రాన్ని తయారు చేయలని నిర్ణయించాడు. పట్టుదల సడలకుండా వ్యయ ప్రయాసాలకోర్చి ప్రయత్నించాడు. హైదరాబాద్, సిద్దిపేట ప్రాంతాల్లో తిరిగి తక్కువ సీసీ గల పాత స్కూటర్ ఇంజన్‌ను కొనుగోలు చేశాడు. స్కూటర్ ఇంజన్‌తో ప్రయోగాలు మొదలుపెట్టి మూడు నెలలు శ్రమించి కలుపు తీసే యంత్రాన్ని తయారు చేశాడు. ఇంజిన్‌లో రెండు లీటర్ల పెట్రోలు పోస్తే ఎకరంలో కలుపు తీసి వేస్తుంది. కూలీల కొరత, సమయం ఆదా అవుతుండడంతోపాటు తక్కువ ఖర్చుతో కలుపు యంత్రం తయారవుతుండడంతో రైతులకెంతో ఇది మేలు చేకూరుస్తోంది.

● రూ.15వేలకే కలుపు యంత్రం...

పత్తి చేన్లలో, కూరగాయల సాగులో కలుపు తీయడానికి కూలీల కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన యువకుడు కలుపు యంత్రాన్ని వ్యయప్రయాసలకు ఓర్చి తయారు చేశాడు. సిద్దిపేట జిల్లా నారయణరావుపేటకు చెందిన ఓ రైతు సహకారంతో రూ.15వేల వ్యయంతో కలుపు యంత్రాన్ని తయారు చేశాడు. ముందుగా స్టాండ్ తయారు చేసి దానికి ఇంజన్‌తో పాటు బేరింగ్‌లు, చైనులు బిగించాడు. అనంతరం స్కూటర్ లేక ఆటోకు చెందిన పాత హ్యాండిల్‌ను బిగించి గేరు బ్రేక్ అక్కడే ఏర్పాటు చేశాడు. కేవలం కలుపు తీయడం కాకుండా నాలుగు విధాలుగా ఉపయోగ పడేలా తయారు చేశాడు. కలుపుతీయడంతో గొర్రు కూడా దీంతో కొట్టవచ్చు. కొత్త ఆవిష్కరణలు చేపడుతున్న ప్రవీణ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు చేసి చూపిస్తా అంటున్నాడు.






వైండింగ్ షాప్‌లో లేత్‌మిషన్‌పై పని చేస్తున్న ప్రవీణ్

సహకారం అందిస్తే మరిన్ని అద్భుతాలు..

కొడుముంజ ప్రవీణ్, చిన్నలింగపూర్



ప్రభుత్వం, ప్రైవేట్ రంగసంస్థలు సహకారం అందిస్తే మరిన్ని అద్భుతాలు చేసి చూపిస్తా. తక్కువ ఖర్చుతో రైతులకు ఉపయోగపడే యంత్రాలు తయారు చేయడానికి తన వద్ద ప్రణాళికలున్నాయి. తయారు చేయడానికి పెట్టుబడికి డబ్బులు కావాలి. ఆర్థిక స్థోమత లేకపోయి నప్పటికీ ప్రయత్నాలు మానడం లేదు. నిరంతరం తక్కువ ఖర్చుతో కొత్త యంత్రాలు తయారు చేసే ప్రక్రియ కొనసాగిస్తా. రైతుకు మేలు చేసే యంత్రాలు తయారు చేయడం సంతోషంగా ఉంది.

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి

70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్

అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్

శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్దిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30

Cinemax అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
Cinemax శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30

దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
ASIAN SHAH చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్

రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం

ప్రారంభ చిత్రం

లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం

వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహారంగా - పసర

మహబూబ్‌నగర్

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ

వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం

కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి

సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

ప్రభుత్వ పాఠశాలల్లో త్రీఆర్స్ పరిశీలన

కమాన్‌పూర్, జనవరి 4 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు (చదవటం, రాయటం, చదుర్విధ) వంటి ప్రక్రియ పెంచేందుకు ప్రభుత్వం ఆగస్టు1న త్రీఆర్స్ కార్యక్రమాన్ని చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంచేందుకు 45 నుంచి 65 రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అభ్యసన అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకునేందుకు గురువారం స్టేట్ మానీటరింగ్ టీం సభ్యులు దివాకర్ కమాన్‌పూర్ ఉన్నత పాఠశాల, రాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో తనిఖీచేశారు. విద్యార్థుల్లో ప్రగతి, సీసీఈ పద్ధతి అమలు, రికార్డులను పరిశీలించడంతోపాటు విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



త్రీఆర్స్‌పై మానిటరింగ్ చేస్తున్న అధికారి

జాతీయ స్థాయి పోటీల్లో క్రీడా పాఠశాల విద్యార్థినికి రజతం

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 4: ఢిల్లీలో జరుగుతున్న 63వ జాతీయ స్థాయి పాఠశాలల అండర్ 14 జూడో పోటీల్లో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థిని పి నవ్య 36 కిలోల విభాగంలో రజత పతకం సాధించింది. ఫైనల్‌లో త్రిపుర రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణితో హోరా హోరీగా తలపడిన నవ్య ద్వితీయ స్థానంలో నిలిచింది.

ఈ సందర్భంగా ఆమెను జిల్లా యువజన క్రీడా శాఖాధికారి జి అశోక్‌కుమార్, జిల్లా జూడో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జూడో కోచ్ రవిమాత్రె, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫహీం, స్టేడియం సూపరింటెండెంట్ ఎన్ సిధారెడ్డి తదితరులు అభినందించారు.


నవ్య

మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో చిన్నారి మృతి

- వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని కుటుంబ సభ్యుల ఆందోళన


మృతి చెందిన చిన్నారి, ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

సుభాష్‌నగర్, జనవరి 4: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో గల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గురువారం చిన్నారి మృతి చెందాడు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆందోళన చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల గడ్డతండాకు చెందిన గుగులోతు రాజు కరీంనగర్‌లో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతని భార్య సునీతను రెండో కాన్పు కోసం మాతా, శిశు ఆరోగ్య కేంద్రానికి మంగళవారం తీసుకొని వచ్చాడు. ఆమెను పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. వారి సూచన మేరకు రమేశ్ సునీతను ఆసుపత్రిలో చేర్చాడు. బుధవారం ఉదయం ఆపరేషన్ చేయగా ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. బాబును ఇంక్యుబెటర్‌లో ఉంచారు. గురువారం ఉదయం రమేశ్ తన పెద్ద కుమారుడికి ఇడ్లీ తినిపించడానికి బయటకు వచ్చాడు. తిరిగి లోనికి వెళ్లేందుకు సెక్యూరిటీ గార్డులు అనుమతించ లేదు. మధ్యాహ్నం 12 గంటల వరకు లోపలికి వెళ్లగా బాబును తల్లి వద్ద నుంచి తీసుకొని తిరిగి ఇంక్యుబెటర్‌లో ఉంచారు. సాయంత్రం 5.30 గంటలకు బాబు చనిపోయాడని చెప్పారు. అంత వరకు బాబును పరీక్షించిన పిల్లల వైద్యుడు డాక్టర్ రవికాంత్ అతని ఆరోగ్యం ఎలా ఉందనేది తెలుపలేదని రమేశ్ ఆరోపించాడు. తనతో అన్ని సంతకాలు తీసుకున్న తర్వాతనే బాబు చనిపోయాడని తెలిపారన్నారు. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే బాబు చనిపోయాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు.

● సెక్యూరిటీ గార్డును తొలగిస్తాం...

- డాక్టర్ శ్రీధర్, ఆర్‌ఎంవో

సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని అందుకున్న ఆసుపత్రి ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అంటెడర్ పాస్ ఉన్నప్పటికి రమేశ్‌ను ఆసుపత్రిలోకి అనుమతించని సెక్యూరిటీ గార్డును విధుల్లో నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లయితే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో రమేశ్, కుటుంబ సభ్యులువారు ఆందోళన విరమించారు.

నేరెళ్ల బాటలో విపక్షాలు

సిరిసిల్ల క్రైం, జనవరి 4: విపక్షాలు మళ్లీ నేరెళ్ల బాట పట్టాయి. ఇటీవల సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయం వద్ద నేరెళ్ల సంఘటన బాధితుడు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ సంఘటనతో మళ్లీ నేరెళ్ల ఘటన తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మళ్లీ విపక్షాలు ఆ గ్రామ బాట పడుతున్నాయి. శుక్రవారం నేరెళ్ల గ్రామాన్ని బీజేపీ దళితమోర్చా జాతీయ అధ్యక్షుడు రాము సందర్శించనున్నారు. శనివారం సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు ఐకాస ఛైర్మెన్ కోదండరాం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పాదయాత్ర నిర్వహిస్తున్నారు. దీంతో మరోసారి నేరెళ్లను విపక్షపార్టీలు సందర్శించి బాధితులను పరామార్శించడం రాజకీయ చర్చనీయాంశమైంది.

ఎస్సారార్ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో

రెండు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్

గణేశ్‌నగర్, జనవరి 4: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో లైబ్రరీ ఆటోమేషన్ (న్యూజెన్‌లీబ్), డిజిటల్ లైబ్రరీ డిస్పెస్ అనే అంశంపై ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్, నిర్వాహకులు గట్ల కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. వర్క్‌షాప్‌నకు సంబంధించిన కరపత్రాన్ని కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌నకు ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్లు , విషయ నిపుణులు వచ్చి వివిధ గ్రంథాలయ సాఫ్ట్‌వేర్స్ గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన లైబ్రేరియన్స్ 500 రూపాయల నమోదు రుసుం చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని లైబ్రేరియన్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజీ జహీర్ అహ్మద్, డాక్టర్ కె మల్లారెడ్డి, వి శ్రీనివాస్, ఎం సత్యప్రకాశ్, పరిపాలనాధికారి వి కామరాజ్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌డబ్ల్యూఆర్‌లో ప్రవేశం కోసం

దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్, జనవరి 4: 2018-19 విద్యాసంవత్సరంలో టీఎస్‌డబ్ల్యూఆర్ (ఐఐటీ-మెడికల్) అకాడమీ, గౌలిదొడ్డి, కరీంనగర్ టీఎస్‌డబ్ల్యూఆర్ సీవోఈ, 10 జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం 10వ తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి ఆర్ అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్, సీఏ-సీపీటీ, సీఎల్‌ఏటీ, ఇతర పేరొందిన సంస్థల్లో ప్రవేశం కోసం, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ అందిస్తారని తెలిపారు. మార్చి 2018 పరీక్షలకు హాజరవుతున్న 10వ తరగతి విద్యార్థులు ఈ నెల 7వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 28న ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు www.tswreis.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డీబార్

గణేశ్‌నగర్, జనవరి 4: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ ప్రథమ, తృతీయ సెమిస్టర్ పరీక్షలు జరగుతున్నాయి. గురువారం తృతీయ సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు రాస్తూ మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడ్డ ఇద్దరు విద్యార్థులను డీబార్ చేసినట్లు పరీక్షల నియంత్రంణ అధికారి వి రమేశ్ తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఒక విద్యార్థి, హుజురాబాద్‌కు ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు చెందిన మరో విద్యార్థి డీబార్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే వారిపై ఇదే విధమైన చర్యలు ఉంటాయని రమేష్ తెలిపారు.

ఎత్తు.. పల్లాలు లేకుండా..



నాట్లు వేసేందుకు పొలాన్ని జంబు కొడుతున్న రైతు

పచ్చపచ్చగా...



నారుమడి

పొద్దెక్కక ముందు పొలానికి చేరి..



నాట్లు వేసేందుకు వెళ్తున్న మహిళలు



జోరుగా.. హుషారుగా..

ఊపందుకున్న యాసంగి పనులు

యాసంగి పనులు ఊపందుకున్నాయి. పల్లెల్లో ఎక్కడ చూసినా వ్యవసాయ పనుల్లో అందరూ బిజీ బిజీగా కనిపిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీరు విడుదల కావడంతో వరి నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కొందరు దుక్కులు దున్నుకుని నాటుకు పొలాన్ని సిద్ధం చేసుకుంటుంటే.. మరి కొందరు జంబు కొడుతున్నారు. బావుల్లో నీరు ఉన్నవారు నాట్లకు సిద్ధం చేసుకోగా, కొన్ని చోట్ల నాట్లు కూడా వేసుకుంటున్నారు. పల్లెల్లో పచ్చని వాతావరణం ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. - ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, జగిత్యాల

జోరుగా లాగు...



బంగారు పంటనిచ్చేందుకు..



వరి నాట్లు వేసిన పొలం

నీరు నిలవకుండా...



నారుమడిని చదును చేస్తున్న రైతు

మట్టి, ఎరువు కలియ దున్నాలి...



ట్రాక్టర్‌తో దున్నుతూ...

గట్టు బలంగా ఉండేట్టు...



ఒడ్డు పెడుతున్న రైతు

బిరబిరా.. చకచకా..



వరి నారును తీస్తున్న మహిళలు

అందరికీ సమంగా...



మడిలో వరి నారును వేస్తున్న రైతు

అక్షరాలు దిద్దినట్టు...



వరి నాట్లు వేస్తున్న మహిళలు

ఆంధ్రజ్యోతి 16
కరీంనగర్ ● శుక్రవారం 5 జనవరి 2018
www.andhrajyothy.com

17 నుంచి స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

టవర్‌సర్కిల్, జనవరి 4: దేశవ్యాప్తంగా వివిధ స్కీంలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆషా ఎన్‌హెచ్‌ఎం, సర్వశిక్షా అభియాన్ వంటి స్కీంలలో పనిచేసే వారందరినీ కార్మికులుగా గుర్తిస్తూ కనీస వేతనాలను అమలు చేయాలని, లేనిచో ఈ నెల 17వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఏనిమిది కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని సీఐటీయూకార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు యు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ స్కీంలలో దేశవ్యాప్తంగా సుమారు కోటిమంది ఉన్నారన్నారు.సమావేశంలో స్కీం వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఆర్ తులసి, ఉపాధ్యక్షుడు జెవి రమణ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎడ్ల రమేశ్, నాయకులు జనగం రాజమల్లు, స్వామి, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శేఖర్

[redacted] సంక్షిప్తం..

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష

కరీంనగర్ టౌన్, జనవరి 4: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కనీస అభ్యసన స్థాయి తెలుసుకొనుటకు మూడవ పక్షం ప్రత్యేక పరీక్షను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకొనుటకు ఈపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి డిసెంబర్ 2017 వరకు జరిగిన ప్రత్యేక అభ్యసన అభివృద్ధి కార్యక్రమం ఫలితాల విశ్లేషనకు ఇది ఉపయోగ పడుతుంది. తెలుగు, ఇంగ్లీష్, గణితం సామర్థ్యాలపైఉదయం 10గంటల నుంచి 12.30 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు దీనికి పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. రాష్ట్ర పరిశీలక బృందం 8 దీనిని పరిశీలించుటకు రానున్నారు. జిల్లాస్థాయి, పరిశీలక బృందం, రాష్ట్ర, మండలస్థాయి పరిశీలకులు దీనిని పర్యవేక్షించుటకు కేటాయించారు.ఫలితాలను అదేరోజు ప్రకటించి జిల్లా కార్యాలయంనకు పంపిస్తారన్నారు. విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం ఈ పరీక్ష దోహద పడుతుందని తెలిపారు.

7న అంగన్‌వాడీల జిల్లా సదస్సు

టవర్‌సర్కిల్, జనవరి 4: ఈనెల 17న జరిగే స్కీం వర్కర్ల, దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకై ఆదివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రజిత ఒకప్రకటనలో తెలిపారు. పలు ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్నఅంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఎన్‌హెచ్‌ఎం,సర్వశిక్షా అభియాన్ వర్కర్లు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మల్లారావు


నియమక పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, జనవరి 4: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన గందె మల్లారావును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్లారావు ఉమ్మడి కరీంనగర్ మండల ఎంపీపీగా 5 సంవత్సరాలు పని చేశారు. ఆఅనుభవంతో మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గందె మల్లారావు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన మండల జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఊరడి శివారెడ్డి, కార్యదర్శి కల్లెపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తయ్యేదెలా..?

కరీంనగర్ టౌన్, జనవరి 4: సాధారణంగా అభివృద్ధి పనులు చేయాలని ఆలోచన ఉన్నప్పటికి నిధులు లేక పనులు చేయలేని పరిస్థితులే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ సారి పరిస్థితికి భిన్నంగా ఉంది. కోట్లాది రూపాయలు ఉన్నప్పటికీ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ నగరపాలక సంస్థకు 2016-17, 2017-18 సంవత్సరాలకు రెండు వందల కోట్లు కేటాయించగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అదనంగా మరో 47 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. మార్చిలోగా ఈనిధులను ఖర్చుచేస్తే మరో వంద కోట్ల రూపాయలు కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. మొదటి విడతలో మంజూరు చేసిన వంద కోట్ల పనుల్లో సగం పనులకు ఇంకా టెండర్లు కూడా పూర్తికాలేదు. రెండో విడత 147 కోట్లు మంజూరయ్యాయి. మొత్తం 247 కోట్ల రూపాయలతో 50 డివిజన్లలోని ప్రధాన అంతర్గత రోడ్లతోపాటు లింక్‌రోడ్లు, మట్టిరోడ్లు పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. కలెక్టరేట్ హెలీప్యాడ్‌లో అత్యాధునిక ఆడిటోరియం, ప్రభుత్వ మల్టీపర్పస్ హైస్కూల్ ఆవరణలో పార్కు, స్మశాన వాటికలు, మార్కెట్లు, డివిజన్ పార్కుల అభివృద్ధికి నిధులను కేటాయించారు. ఈ కార్పోరేషన్‌కు కేటాయించినప్పటికీ అన్ని పనులను ఒకేసారి పూర్తిచేసే అవకాశాలు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ఆధ్వర్యంలో పనులు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది.



● పలుసార్లు సమీక్షా సమావేశాలు

ఈ పనులన్నిటినిమార్చి, ఏప్రిల్‌లోగా పూర్తి చేస్తే మరో విడత 100 కోట్లను కూడా తీసుకువస్తానని, అంతేకాకుండా అవసరమైతే అదనంగా మరిన్నినిధులు కూడా తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అంటు న్నారు. ఇప్పటికే అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి పనులు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. 247 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్రపురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీ రామారావు ఈనెల 8న శంకుస్థాపన చేయనున్నారు. ఒకేసారి నగర మంతటా పనులు చేపడితే తప్పా నిర్ణీత గడువులో పనులు పూర్తిచేసే అవకాశాలు లేవు.

● కాంట్రాక్టర్ల కొరత

ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కమిషనర్ కె.శశాంకలతో చర్చించి నగరపాలక సంస్థతో పాటుగా, ఆర్‌అండ్‌బీ, ప్రజారోగ్య, మైనార్టీ కార్పొరేషన్, ఎస్సీ, బీసీ కార్పొరేషన్, పోలీసు శాఖకు కూడా పనులను అప్పగించారు. ఆయాశాఖల ద్వారా పనులను చేపట్టినా కాంట్రాక్టర్లు సరిపడా కనిపించడం లేదు. ముఖ్యంగా నగర పాలక సంస్థకు అప్పగించిన 170 కోట్లతో దాదాపుగా 300 నుంచి 400 పనులను పూర్తిచేయాల్సి ఉంటుంది. నగర పాలక సంస్థలో 142మంది రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు ఉన్నప్పటికి కోటి రూపాయల పనులుచేసే అర్హత, స్తోమత కలిగిన 20మంది, 50 లక్షల పనులు చేసే అర్హత కలిగిన వారు 50 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన వారికి అంతపెద్ద మొత్తం పనులు చేసే ఆర్థిక స్తోమత లేదు. అంటే 45కోట్ల విలువ చేసే పనులు మాత్రమే మూడు, నాలుగు మాసాల్లో చేసే అవకాశముంటుంది. మ్యానువల్‌గా ఈ పనులు చేపడితే అప్పటి వరకు పూర్తయ్యే అవకాశాలు తక్కువే. వీరిలో కొంతమంది ఆర్‌అండ్‌బీ, ఇతరశాఖల్లో పనిచేసే కాంట్రాక్టర్లు ఉన్నా రు. ఒకే సారి అన్ని పనులు చేయడం సాధ్యపడదని కాంట్రాక్టర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

● రెడీమిక్స్‌తో పనులు

పనులు త్వరగా పూర్తి చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్‌లో మాదిరిగా ఇక్కడ కూడా రెడీమిక్స్‌తో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, ఇందుకోసం రెడీమిక్స్ ప్లాంట్‌యజమానులను సబ్‌కాంట్రాక్టర్లుగా గుర్తించాలని ఇందుకు అవసరమైన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారు. అయినా కూడా ఇన్ని పనులు ఒకేసారి చేయాలంటే కాంట్రాక్టర్లకు ఆర్థిక స్తోమత సరిపోదని, అవసరమైతే వారికిబ్యాంకు కు నుంచి రుణాలు ఇప్పిస్తే ఎలా ఉంటుందని ఆలోచన చేస్తున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బ్యాంకు అధికారులతోపా టు నగర పాలక సంస్థ కమిషనర్, మేయర్‌తో ప్రత్యేకంగా చర్చించి, ఇందుకు అవసరమైన అనుమతులను తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ గ్యారంటీతో పనులు చేసేందుకు రుణాలు ఇప్పిస్తే, కాంట్రాక్టర్ ఏదైనా కారణం చేత పనులు చేయకపోతే బ్యాంకు మున్సిపల్ నుంచి రికవరీ చేసే అవకాశాలున్నందున దీనిపై సమాలోచనలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా కాంట్రాక్టర్లు పోటీపడి ఎక్కువ పనులను తీసుకొని సకాలంలో పూర్తి చేయకుండా ఉండవద్దని, కాంట్రాక్టర్లంతా ఐక్యతతో పనులను పంచుకొని ఎస్టిమేట్‌రేట్లతో చేస్తే లబ్ధి పొందవచ్చని సూచిస్తున్నారు.

● ఉక్కిరిబిక్కిరవుతున్న అధికారులు

ఇప్పటికే నగర పాలక సంస్థకు ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా వచ్చిన 25.5 కోట్ల నిధులతో చేపట్టే పనులు పూర్తి చేయడమెలా అని ఆలోచిస్తుంటే ఇలాఒకేసారి 100 కోట్ల రూపాయలు వస్తే పనులు ఎలా చేయాలో తెలియడం లేదని అధికారులు, ప్రజాప్రతినిధులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల గడుస్తున్నప్పటి నుంచి సుందరనగరంగా మార్చుతామని, నిధుల కొరత లేదని, వందల కోట్ల రూపాయలు వచ్చాయని ప్రజాప్రతినిధులు చెబుతున్నారే తప్పా ఎక్కడ కూడా ఇంకా పనులు ప్రారంభించకపోవడంతో 247కోట్ల రూపాయలతో నగర రూపురేఖలు మారుతాయని ప్రజాప్రతినిధులు చెప్పడాన్ని చూసి నమ్మలేకపోతున్నారు. నిధులు లేక నిన్నటి వరకు ఇబ్బందులు, ఇప్పుడు నిధులు ఉండి కాంట్రాక్టర్లు, పనులు చేసే వారు లేకపోవడం వంటి ఇబ్బందులు అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తున్నాయి.

వీటన్నిటిని అధిగమించి ఎమ్మెల్యే కమలాకర్ పదేపదే చెబుతున్నట్లు మార్చి, ఏప్రిల్ లోగా పనులు పూర్తిచేస్తే నగర రూపురేఖలు మార డం తథ్యమని భావిస్తున్నారు. అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చాలా కష్టపడాల్సిన అవసరమెంతైనా ఉందని, ప్రజలు కూడా సహకరిస్తేనే అదిసాధ్యమవుతుందనే చర్చ జరుగుతుంది.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు

» దసరా వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి
» మంత్రి ఈటల రాజేందర్

ఇల్లందకుంట, జనవరి 4: అర్హులైన ప్రతిపేదవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మండలంలోని శ్రీరాముపల్లి, చిన్నకోమటిపల్లి, బుజూనూర్ గ్రామాల్లో రెండు పడకల ఇళ్ల నిర్మాణానికి మంత్రి ఈటల రాజేందర్ భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి ఇస్తామన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన సదరు గుత్తేదారు నాణ్యత ప్రమాణాలతో కూడిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మించాలని లేనియెడల సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని, నిర్మాణ సమయంలో ఆర్డీవో, తహసీల్దార్, సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ నిర్మాణాలు దసరాలోగా పూర్తిచేయాలన్నారు. అనంతరం శ్రీరాములపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పోడేటి రామస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పింగిలి రమేష్, ఎంపీపీ గంగారపులత, వైస్ ఎంపీపీ చుక్కా రంజిత్‌గౌడ్, ఆర్డీవో బోయపాటి చెన్నయ్య, తహసీల్దార్ కత్తూరోజు రమేష్, ఏఫీడీ రాంరెడ్డి, సర్పంచ్‌లు మేకల జయమ్మ, మారపల్లి సంపత్, మండల పద్మ, ఎంపీటీసీలు ఇంగిలి క్రిష్ణవేణి-లక్ష్మయ్య, రాజకుమారి, టీఆర్‌ఎస్ నాయకులు కంకణాల సురేందర్‌రెడ్డి, పొనగంటి మల్లయ్య, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

హుజూరాబాద్ రూరల్: నిరుపేదలైన అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దపాపయ్యపల్లె, రాంపూర్ గ్రామాల్లో 40 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అలాగే పెద్దపాపయ్యపల్లె గ్రామంలో నూతనంగా రూ. 12.10 లక్షల బీఆర్‌జీఎఫ్, సీడీపీ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజ్ సమస్య లేకుండా 220/132కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఒక్కొక్క డబుల్ బెడ్‌రూం ఇల్లును రూ. 5.4లక్షలతో నిర్మిస్తున్నామన్నారు. పెద్దపాపయ్యపల్లెలో 20, రాంపూర్‌లో 20చొప్పున నిర్మిస్తున్నామని, మిగతా గ్రామాల్లో కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, జడ్పీటీసీ మొలుగూరి సరోజన, ఆర్డీవో బోయపాటి చెన్నయ్య, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు పోచంపల్లి రాధ, కాశిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పద్మ, దండ విక్రమ్‌రెడ్డి,టీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, మండల, పట్టణాధ్యక్షులు గోపు కొమురారెడ్డి, కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

సుభాష్‌నగర్, జనవరి 4: తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సయ్య ఆవిష్కరించారు. టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం మైసయ్య, కార్యదర్శి ఎ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పెన్షనర్స్

బహిరంగంగా మద్యం సేవించడంపై నిషేధం కొనసాగింపు

» కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జనవరి 4: కరీంనగర్ కమిషనరేట్ పరిధి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియుల ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపై అసభ్య పదజాలంతో మాట్లాడుతుండటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందన్నారు. మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత, రక్షణ కోసం నిషేదాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు జనవరి 18వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించే అవకాశముందన్నారు. ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

డీజే సౌండ్‌లపై...

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను పొడిగించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశామన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ధకాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు విధించామన్నారు. వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీల అనుమతి పొందాలని సూచించారు. జనవరి 18 వరకు కొనసాగుతాయి. కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డీజేల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించామని తెలిపారు. శుక్రవారం నుం చి నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నామన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడగించబడే అవకాశం ఉందన్నారు. నిషేధాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

డ్రోన్‌ల వినియోగంపై...

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్టుల వినియోగాన్ని నిషేధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఫిబ్రవరి 3 వరకు అమలుల్లో ఉంటాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్య కాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగిస్తున్నారన్నారు. ఉగ్రవాదులు, అసాంఘిక శక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించామని చెప్పారు. డ్రోన్‌లను ఎవరైనా వినియోగించదలిస్తే తప్పకుండా సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

శ్రీచైతన్యలో ఎఫ్రానిక్స్ క్యాంపస్ డ్రైవ్

» కళాశాల సెక్రటరీ రమేశ్

తిమ్మాపూర్, జనవరి 4: స్థానిక శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ లోని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎఫ్రానిక్స్‌వారిచే గురువారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ మొదటి డ్రైవ్ నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల సెక్రటరీ ముద్దసాని రమేశ్ రెడ్డి అన్నారు. ఈ డ్రైవ్‌లో శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్‌లో బీటీ చివరి సంవత్సరం (సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ) చదువుతున్న 150 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. గురువారం మొదటిరోజు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. అందులో ఎంపికైన వారికి టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసాద్‌రాజ్, కో-ఆర్డినేటర్లు గజ్జెల అశోక్, చంద్రసేనచారి, వేణుగోపాల్, రమేశ్‌లు పాల్గొన్నారు.

మేక్ ఇన్‌టర్న్ ఆధ్వర్యంలో రొబోటిక్స్ శిక్షణ

కొత్తపల్లి, జనవరి 4: మండలంలోని కొత్తపల్లి గ్రామశివారు అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో ఐఐటీ కారగ్‌పూర్ ఆధారిత మేక్ ఇన్‌టర్న్ వారి ఆధ్వర్యంలో రొబోటిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఎన్నోమార్పులు యుద్ధ ప్రాతిపదికన వస్తున్నాయన్నారు. ఎన్నో విప్లవాలు సైతం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి విధిగా చదువుతో పాటు సైన్స్, టెక్నాలజీలో ప్రత్యేక శ్రద్దవహించి సృజనాత్మకతతో కొత్త విషయాలను కనుకోవాలని సూచించారు. దేశంలో ఎంతోమంది శాస్త్రవేత్తలు, వారి మేథోశక్తితో ఎన్నో సంచలనాత్మక విజయాలను సాధిస్తూ ఇతర దేశాలకు దీటుగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమం కరీంనగర్‌లోనే కాకుండా ఇతర జిల్లాలో సైతం ఏర్పాటు చేసి విద్యార్థుల్లో నూతన ఒరవడికి నాందిపలుకుతామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్ ఉత్తమ్ సింగ్, శ్రీనిశాంత్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


శిక్షణ పొందుతున్న విద్యార్థులు

క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జనవరి 4: మండలంలోని చింతకుంటలో వీరశైవ లింగయాత్ బలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కరీంనగర్ రూరల్ సీఐ శశిధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ కులపెద్దలు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

వజ్ర బస్సు వేళలు..

హైదరాబాద్ టు కరీంనగర్	
కూకట్‌పల్లి హెచ్‌బి కాలనీ నుంచి కోర్టు చౌరస్తా, జ్యోతి నగర్ వైపునకు	ఉదయం 6.30, 9.45. సాయంత్రం 4,00, 7,00
భగత్‌నగర్, రాంనగర్ వైపునకు	ఉ. 5,30, 11.00, మ.3.15, రా.8.10
దిల్‌సుఖ్‌నగర్ నుంచి కోర్టు చౌరస్తా, జ్యోతి నగర్ వైపునకు	ఉ. 5.00, 11.30 మ. 2.20, రాత్రి 8.30
భగత్‌నగర్, రాంనగర్‌వైపునకు	ఉ. 6, 10:20, మ. 3:30, సా.7:30
కరీంనగర్ టు హైదరాబాద్	
జ్యోతినగర్, కోర్టు చౌరస్తా నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు	ఉ.6:45, 9:30, సా. 4, రాత్రి 7
కూకట్‌పల్లి హెచ్‌బీ కాలనీకి	ఉ.5:15, 11, మ. 2:30, రాత్రి 8:34
భగత్‌నగర్ రాంనగర్‌ల ద్వారా దిల్‌సుఖ్‌నగర్‌కు	ఉ.5:45, 10:30, మ.,3, రాత్రి 8:10
కూకట్‌పల్లికి	ఉ. 6:15, 10, మధ్యాహనం 3:35, రాత్రి 9:45 గంటలకు బయల్దేరుతుంది.

వజ్ర బస్సులో పెద్దలకు హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రూ. 310 www.tsrtconline.in, టీఎస్ ఆర్టీసీ మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	10.00
బెండకాయలు	50.00
పచ్చిమిర్చి	35.00
బీరకాయలు	60.00
కాకరకాయలు	50.00
ఉల్లిగడ్డ(తెల్లది)	40.00
క్యాబేజీ	40.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	50.00
కూర అలసంద	30.00
చిక్కుడు కాయలు	55.00
కాలిఫ్లవర్	45.00
క్యారెట్	55.00
గంగవాయిలికూర	20.00
పుల్లకంద	40.00
చామగడ్డ	45.00
పాలకూర	30.00
కొత్తిమీర	40.00
ములగ కాయ	110.00
బీట్‌రూట్	50.00
వెల్లులి	60.00
మటన్ (పొట్టేలు)	500.00

పప్పులు

శనగ పప్పు	60.00
కందిపపప్పు	62.00
పెసరపప్పు	65.00
మినప పప్పు	73.00
గోధుమ పిండి	26.00
గోధుమ రవ్వ	30.00
అటుకులు	38.00
శనగ పిండి	80.00
చింతపండు	135.00
ఎల్లిగడ్డలు	60.00
అల్లం	55.00
చక్కెర	36.00

బియ్యం ధరలు (క్వింటాలుకు రూ.)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	3800	3600
హెచ్ఎంటి	4400	3400
స్వర్ణమసూరి	2800	2400
జైశ్రీరాం	4800	3900



-గణేష్‌నగర్

సినిమా

శివ	ప్రాజెక్టు 2
వెంకటేశ్వర	ఒక్క క్షణం
రాజా డీలక్స్	మాతంగి
సాయిక్రిష్ణ	ఆమెజాన్ అడ్వంచర్
తీరందాజ్	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీ తిరుమల	టైగర్ జిందాహై (హి)
మమత	హలో
వెంకటసాయి	2 కంట్రీస్

ప్రతిమ మల్టిప్లెక్స్

స్క్రీన్-1: ఎంసీఎ మిడిల్‌క్లాస్ అబ్బాయి (తె): 11ఉ, 1.45మ, 7.30రా, 10.15రా, టైగర్ జిందాహై (హి): 4.30సా,
స్క్రీన్-2: ఒక్క క్షణం (తె): 11.10ఉ, 2 కంట్రీస్ (తె): 2.10మ, హలో (తె): 5.10సా, 7.45రా, టైగర్ జిందాహై (హి): 10.30రా. -గణేష్‌నగర్

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	110.00	116.00
విత్‌స్కిన్	160.00	166.00
స్కిన్‌లెస్	190.00	200.00
బోన్‌లెస్	460.00	480.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	420.00
రిటైల్	(100)	480.00

-గణేష్‌నగర్

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బంగారం ధరలు

బంగారం
(24క్యారెట్లు) : 30,730
(22క్యారెట్లు) : 28,150
వెండి(కిలో) : 40,100 -గణేష్‌నగర్

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు
ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789
వసుంధర(భారత్)	2259599	9440156781

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

నేడు 'నేను సైతం'పై చైతన్య సదస్సు

గంగాధర, జనవరి 4 : గంగాధర చౌరస్తాలోని ఫంక్షన్ హాలులో శుక్రవారం ఉదయం 'నేను సైతం' కార్యక్రమంపై ప్రజలను చైతన్య పరచడానికి వీలుగా సదస్సును ఏర్పాటు చేసినట్లు ఎస్సై స్వరూప్ రాజ్ తెలిపారు. నేరాల నియంత్రణకు, నేరాలు గుర్తించాడానికి ఎంతగానో దోహదపడుతున్న సీసీ కెమెరాల ఆవశ్యకతతో పాటు డ్రంక్‌న్‌డ్రైవ్, నేరాల తీరుపై ప్రజలను చైతన్య పరచే కార్యక్రమంలో ప్రజలు, యువజన సంఘాల ప్రతినిధులు తరలిరావాలని ఎస్సై పిలుపు నిచ్చారు.

65 ఏళ్లుగా రైతులకు సేవలు

- అంచెలంచెలుగా ఎదుగుతున్న చొప్పదండి సహకార సంఘం
- లాభాల బాటలో పయనిస్తూ.. సభ్యులకు డివిడెండ్ ఇస్తూ...
- సొంతంగా పెట్రోల్ పంప్.. గోదాంల నిర్మాణం



పెట్రోల్ పంప్

చొప్పదండి, జనవరి 4: యుపీఎన్‌ఆర్‌ఎం పథకం కింద రైతులకు రుణాలను సహకార సంఘం ద్వారా ఇచ్చేందుకు నాబార్డు సంస్థ సంకల్పించింది. ఏడాది క్రితం అందుకోసం కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో అన్ని సహకార సంఘాలను పరిశీలించింది. రైతులకు అన్ని విధాల సహకారం అందించే సంఘం కోసం జల్లడ పట్టారు. చివరకు 10 సంఘాలను ఎంపిక చేసుకొని లాభాల బాటలో ఉన్న టాప్ 5 సహకార సంఘాలను పరిశీలించారు. అన్ని విధాల రైతులకు అనుకూలంగా ఉండి సేవలందించగలిగే ఒక సహకార సంఘాన్ని టాప్ 5 నుంచి సెలక్టు చేసి పథకాన్ని అమలు చేసింది నాబార్డు సంస్థ. అదే 'చొప్పదండి' ప్రాథమిక సహకార సంఘం. 1952 నవంబర్ 29న 10 మంది రైతులు కలిసి స్వర్గీయ కళ్లెం మల్లారెడ్డి చొప్పదండి ప్రాథమిక సహకార సంఘాన్ని ప్రారంభించారు. 10 మంది రైతులు తలా 10 రూ పాయలు వాటా ధనంతో సంఘాన్ని ప్రారంభించారు. 65 ఏళ్లుగా అంచెలు అంచెలుగా సహకార సంఘం మండలంలోని 9 గ్రామాలకు విస్తరించి నేడు 4416 సభ్యులకు చేరింది. చొప్పదండి, భూపాలపట్నం, వెదురుగట్ట, చాకుంట, రుక్మాపూర్, కొలిమికుంట, కొనేరుపల్లి, కాట్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాలు ఈ సహకార సంఘం పరిధిలోకి వస్తుండగా రైతులకు ఎరువులు, విత్తనాలను అందిస్తున్నారు.

కొనేళ్లుగా ధాన్యం, మక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు సేవలందిస్తున్నారు. లాభాల బాటలో పయనిస్తున్న సహకార సంఘం రైతులకు అనేక సార్లు లాభాలలో 10 శాతం డివిడెండ్‌ను రైతులకు అందజేస్తారు. 77 లక్షల వాటాధనం కలిగి ఉండగా 7 కోట్ల 30 లక్షల 98 వేల డిపాజిట్లను సేకరించారు. 3 కోట్ల 64 లక్షల రూపాయలు పంట రుణాలను, 3 కోట్ల 93 లక్షల దీర్ఘకాలిక బంగారంపై 2 కోట్ల 61 ల క్షల రూపాయల రుణాలను అందజేసింది. రుణాల రికవరిపై ప్ర త్యేక శ్రద్ధ పెట్టి 90 నుంచి 95 శాతం వరకు రెగ్యులర్‌గా రుణాలను వసూలు చేస్తారు. రైతులకు రుణాలతో పాటు వ్యాపారం చేస్తూ సంఘం లాభాల బాటలో పయనిస్తుంది.

2003లో పెట్రోల్ పంప్...

2003లో సహకార సంఘం ఆధ్వర్యంలో చొప్పదండిలో రాయపట్నం రహదారి పక్కన పెట్రోల్ పంప్‌ను ఏర్పాటటు చేశారు. పంప్ నిర్వహణలో సంఘం లాభాలను గడిస్తుంది. సంఘం సభ్యులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందజేస్తుంది. ధాన్యం, ఎరువుల నిల్వలకు గోదాంల నిర్మాణాన్ని చేపట్టింది. సంఘం ఆ వరణలో ప్రభుత్వ గ్రాంటుతో 500 మెట్రిక్ టన్నుల గోదాంతో పాటు స్వయంగా 250 మెట్రిక్ టన్నుల గోదాంను నిర్మించారు. గుమ్లాపూర్‌లో 100, వెదురుగట్టలో 250 మెట్రిక్ టన్నుల గోదాంలో పని చేస్తుండగా కొలిమికుంటలో 10 లక్షలతో గోదాం నిర్మాణం జరుగుతున్నది. ఎరువులు, విత్తనాలు క్రిమిసంహారక మందులతో పాటు బియ్యం విక్రయ కేంద్రాలు ఉన్నవి. ఇటీవల సంఘం నూతన కార్యాలయాన్ని కార్పొరేట్ బ్యాంక్‌కు ధీటుగా స్వొంత ఖర్చులతో నిర్మించుకున్నారు.

సేవలు విస్తృతం చేస్తాం..
- కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, చైర్మన్



సంఘం ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తాం. రైతులకు పంట రుణాలలో పాటు పాడి పశువులను, గొర్రెల పెం పకానికి రుణాలను అందిస్తున్నాం. ట్రాక్టర్ల, హర్వేస్టర్లతో పాటు బైక్‌లకు రుణాలను అందిస్తాం. సూపర్‌మార్కెట్‌ను ప్రారంభించేందుకు సన్నాహలు చేస్తున్నాం. ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు రైతుల సహయంతో కృషి చేస్తున్నాం.

అందరి సహకారంలో అభివృద్ధి చేస్తున్నాం...
- కళ్లెం తిరుపతిరెడ్డి, సీఈఓ



పాలక వర్గం, అధికారులు, సభ్యుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తున్నాం. రైతులకు రుణాలతో పాటు డిపాజిట్లను సేకరిస్తున్నాం. డిపాజిట్ల ద్వారా వచ్చే నగదుతో వ్యాపారాన్ని విస్తృతం చేస్తున్నాం. పెట్రోల్ పంప్, ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలుతో లాభం వస్తుంది. లాభాలలో సభ్యులకు 10 శాతం డివిడెండ్ ఇస్తున్నారు. మరింత అభివృద్ధి చేస్తాం.

సంఘం సభ్యుడిగా గర్వ పడుతున్నాను...
- తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సభ్యుడు



సంఘం సభ్యుడిగా ఉన్నందుకు గర్వ పడుతున్నాను. రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. ఎప్ప టికి అందుబాటులో ఉండి అడగగానే రుణాలు అందిస్తున్నారు. రైతులందరు వాయిదాలు మీద తీసుకున్న రుణాలు చెల్లించాలి. ఎరువులు, విత్తనాలు ఇక్కడే కొనుగోలు చేస్తున్నాం. ధాన్యం కూడా ఇక్కడే అమ్ముకుంటున్నాం.

జేసీ ఉత్తర్వులు నిలిపివేతకు హైకోర్టు ఆదేశం

గంగాధర, జనవరి 4 : గంగాధర మండలం పిట్టలపల్లి గ్రామ శివారులో ఉన్న నిర్మల గ్యాస్ అవుట్‌లెట్స్‌ను ఎత్తివేయాలని ఇటీవల జేసీ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 28 డిసెంబర్ 2017 లో హైకోర్టులో కరీంనగర్ నిర్మల గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. చౌరస్తా కూడలిలో మాధవ్ ఇండేన్ గ్యాస్ (డిస్ట్రిబ్యూటర్) ఏజెన్సీని ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడ దీపం గ్యాస్ వినియోగదారుల సౌలబ్యం కోసం కొన్నేళ్లుగా నడుస్తున్న నిర్మల గ్యాస్ అవుట్‌లెట్ ను ఎత్తివేయాలని ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సత్తినేని భాగ్యమ్మ తొలుత హై కోర్టును ఆశ్రయించగా, దీన్ని సవాల్ చేస్తూ నిర్మల గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ స్టే తెచ్చుకున్నారు. రెండేళ్లుగా తిరిగి నిర్మల గ్యాస్ అవుట్‌లెట్స్ ద్వారా బుకింగ్స్ కొనసాగగా, ఇటీవల జేసీ ఆదేశాల మేరకు మళ్లీ నిర్మల గ్యాస్ అవుట్‌లెట్స్‌ను, గోదాంను మూసివేశారు. దీంతో మళ్లీ జేసీ జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టుకు నిర్మల గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వెళ్లగా ఉత్తర్వులను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

బొమ్మలమ్మ గుట్టను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న ప్రభుత్వం

గంగాధర, జనవరి 4 : కురిక్యాల గ్రామ బొమ్మలమ్మ గుట్టను అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే శోభ ప్రత్యేక చొరవ చూపుతున్నారని టీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి అన్నారు. కురిక్యాల ప్రధాన రహదారి నుంచి బొమ్మలమ్మ గుట్టను ఆనుకుని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ, పత్తికుంటపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 77 లక్షలను మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యే శోభ ప్లెక్సీకి గురువారం టీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, విద్యార్థులు క్షీరాభిషేకం చేశారు. మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ బొమ్మలమ్మ గుట్టను అభి వృద్ధి చేయాలనే దృష్టితో బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించారని అన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ నాయకులు యం వెంకటరమణ, సాయిక్రిష్ణ, అర్జున్, రాకేశ్, పాల్గొన్నారు.

'గుట్టను పట్టించుకోని ప్రభుత్వం'

తెలుగు కందపద్యాలకు నిలయం, చారిత్రక సంపద కలిగిన గంగాధర మండలం కురిక్యాల గ్రామ బొమ్మలమ్మ గుట్టను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి నల్లాల రాజేందర్ విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన బొమ్మలమ్మ గుట్ట ఔనత్యాన్ని ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కురిక్యాల గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే బొమ్మలమ్మ గుట్టపై శ్రద్ధ చూపడంలేదని ఆయన ఆరోపించారు. నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి ద్యావ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గుంటుకు మధు పాల్గొన్నారు.

ఈ రోడ్డుపై నడవలేక నరకయాతన..

గంగాధర, జనవరి 4 : నిత్యం విద్యార్థులతో రద్దీగా ఉండే గంగాధర మండలం న్యాల కొండన్నపల్లి శివారులోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలకు వెళ్లే ఈ రోడ్డుపై నడవలేక ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. న్యాలకొండన్నపల్లి, కొండన్నపల్లి, పందికుంట గ్రామాలకు వెళ్లే రోడ్డును ఆనుకునే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులు, ప్రజలు, కాలి నడకన వచ్చే విద్యార్థులు నడవలేని విధంగా తారు లేచిపోయి కంకర తేలింది. దీంతో రోడ్డు నడవలేక విద్యార్థులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు కంకర తేలిన రోడ్డుపై వెళ్లలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. నాలుగేళ్ల క్రితం ఇక్కడ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఏర్పాటైన ఈ రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదని ప్రజలు, విద్యార్థులు వాపోతున్నారు.


అధ్వానంగా ఉన్న రోడ్డు

సంక్షిప్తంగా..

దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి, జనవరి 4: మహారాష్ట్రలో దళితులపై దాడులకు నిరసనగా చొ ప్పదండిలో సీఎం ఫడ్నవిస్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నెరుమట్ల మోహన్, నాయులు కడారి శంకర్, దుంపల మోహన్, తోడేటి డేవిడ్, కొత్తూరి సురేశ్, అజయ్, శ్రీకాంత్, అనిల్, జయంత్, రవి గంగారాం, విజయ్, కొంరయ్య, అజయ్, స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మక్క, సారలమ్మ స్వాగత తోరణం ఏర్పాటు

చొప్పదండిచొప్పదండి, జనవరి 4: మండలంలోని గుమ్లాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం లో స్వాగత తోరణాన్ని నిర్మించారు. గుమ్లాపూర్‌లో ఈ జాతర వైభవంగా జరుగుతుండగా జాతర కమిటీ ఆధ్వర్యంలో దీనిని నిర్మించారు. శనివారం కమాన్‌ను ప్రారంభిస్తున్నట్లు జాతర కమిటీ తెలిపింది.

ఒకరి పై కేసు నమోదు

గంగాధర, జనవరి 4 : గంగాధర మండలం మల్లాపూర్ వీఆర్వో బోనగిరి ధర్మరాజుపై గోపాల్‌రావుపల్లి గ్రామస్థుడు ఈరఓదెలు దాడి చేసి విధులకు ఆటంకం కల్పించాడనే ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. మల్లాపూర్‌లో విధులకు వెళ్లి వచ్చి గంగాధర తహసీల్దార్ ఆఫీస్‌లో విధి నిర్వహాణలో భాగంగా పని చేసుకుంటుండగా మద్యం తాగి వచ్చిన ఓదెలు దుర్భాషలాడుతూ దాడి చేసి విధులకు ఆటంకం కల్పించాడని ఎస్సై తెలిపారు. వీఆర్వో ధర్మరాజు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

సీసీరోడ్లకు ఎమ్మెల్యే భూమిపూజ

రామడుగు, జనవరి 4: మండలంలోని దేశరాజ్‌పల్లిలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే బొడిగె శోభ రూ. 20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేవారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీర్ల కవిత, సర్పంచ్ నక్క శ్రీజ, ఎంపీటీసీ ఎల్కపల్లి దేవమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూపాక కరుణాకర్, మీడియా సెల్ అధ్యక్షుడు మ్యాన మురళీధర్, పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

గంగాధర, జనవరి 4 : గంగాధర మండలం కురిక్యాల చౌరస్తాలోని 518 సర్వే నంబర్ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆ గ్రామ బొమ్మలమ్మ గుట్ట యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండారపు మహేశ్ గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఇళ్లు లేని నిరుపేదలకు సదరు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రమ కట్టడాలను ఆపాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

గాలికుంటు వ్యాధికి టీకాలు

రామడుగు, జనవరి 4: మండలంలోని దత్తోజిపేటలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట్ల వెంకట్ రెడ్డి, పశువైద్యుడు సత్యనారాయణ, పాల్గొన్నారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టీ అండ్ అల్బెర్టీ

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యుణికా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ


40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు
అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above

19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

8న ఐటీ టవర్, అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్ టౌన్, జనవరి 4 : రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కె.తారకరామారావు ఈనెల 8న కరీంనగర్‌లో ఐటీ టవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతోపాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, కమిషనర్ కె.శశాంకతో కలిసి మంత్రి పర్యటన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 8న కరీంనగర్‌లో మంత్రి కేటీఆర్ ఎల్ఎండీ సమీపంలో నిర్మించతలపెట్టిన ఐటీ టవర్‌కు శంకుస్థాపన చేస్తారని, తర్వాత అభివృద్ధి పనుల పైలాన్‌ను ప్రారంభిస్తారన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే గంగుల ఆదేశించారు. మంత్రి కేటీఆర్‌కు వేలాది మందితో స్వాగతం పలికేందుకు ప్రజాప్రతినిధులు జనసమీకరణ చేయాలని సూచించారు. దాదాపు 10 వేల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ వాసాల రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బండారి వేణు, ఏవీ రమణ, బోనాల శ్రీకాంత్, టీఆర్ఎస్ నాయకులు ఎడ్ల అశోక్, చల్ల హరిశంకర్, కర్ర సూర్యశేఖర్, కొండపల్లి సతీష్, అనిల్, కర్ర అనిల్‌కుమార్, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

» జిల్లా మైనార్టీ అధికారి సయ్యద్ అహ్మద్ అలీ



మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ అధికారి సయ్యద్ అహ్మద్ అలీ

కరీంనగర్ రూరల్, జనవరి 4: ముస్లిం మైనార్టీ విద్యార్థులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సంక్షేమ వతిగృహాలను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ అహ్మద్ అలీ అన్నారు. గురువారం మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని తెలంగాణ అల్పసంఖ్యాక గురుకుల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతోపాటు కుట్టు మిషన్, గ్రంథాలయం, మంచినీటి రిఫ్రిజిరేటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ విద్యార్థులసంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ ఎండీ ఖాజా మొయినొద్దీన్, విజిలెన్స్ అధికారి ఎస్కే నసీమ్ అహ్మద్, ఎండీ మసూద్ అహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమల్ల నాగభూషణం, పాఠశాల కో-ఆర్డినేటర్ సురేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.